The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

# గోలకొండపత్రిక

102753

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదరాబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. THURSDAY 19-4-1934

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో వెలకు పరిమితి లేదు

సంపుటము ౮ | శా. శ. ౧౮౫౬ శ్రీభావనామసం॥ అధికవైశాఖశు॥ ౫ గురువారము ౧౯-౭-౪౩ఫ | సంచిక ౬౩

# మన అవసరములు

(గంగరాజు రఘుబాధరావుగారు)

## రాజకీయావసరములు

మానవుని అవసరములు అపరిమితములు. ఒక అవసరము తీరిన కొలదిని మరియొకటి అక్రమించుచు వివిక్తము లేదు.

మానవుని అవసరములు మూడువిధములుగ భాగించవచ్చును: సాంఘిక, ఆర్థిక, రాజకీయములు. ఈవ్యాసమునందు మన రాజకీయావసరము లెవ్వియో తెలుపుటకు ప్రయత్నించెదను.

### ప్రాథమిక హక్కులు

మానవునియొక్క కొన్ని హక్కులు ప్రభుత్వమువారిచే అంగీకృతములై యున్నవి. ఇవి మానవుని జీవయాత్రకు ముఖ్యమైనవి. ప్రపంచములోని అన్ని నాగరిక ప్రభుత్వములీ హక్కులను ప్రసాదించి యున్నావి. ప్రాథమికహక్కులలో మొదటిది వాక్స్వాతంత్ర్యము. మనుజుడు తన భావములను నిరాటంకముగ ఇతరులకు వెల్లడించవచ్చును. ఉపన్యాసము లొసగవచ్చును. సభల సమావేశ పరచవచ్చును. ప్రభుత్వమునకు వ్యతిరేకముగ ప్రచారము చేసినకో కలంకపరుచబడును. అంతేయేకాని ప్రజలు సాంఘిక, ఆర్థిక, రాజకీయాభివృద్ధికై సభలు సమావేశపరచవచ్చును. తమ అభిప్రాయమును వెల్లడించవచ్చును కాని మా [illegible] సభలయందు మనము [illegible] జరుగుచున్నది. మన ప్రభుత్వమువారు 53 నిషాన్ గస్తీ జారీచేసి ఈహక్కునకు భంగము కలిగించియున్నారు. ఈగస్తీని రద్దుచేయుటకు గావించిన యత్నములు అరణ్యరోదనమైనవి. ఇదియొగ్గుముగ ముద్రణాస్వాతంత్ర్యమును గూర్చి. మనరాష్ట్రమున ముద్రణాలయమున సమగ్రమైన శాసనములేవు. ముద్రణాలయమును [illegible] పత్రికా ధిపతులను రక్షకశాఖవారి బెదరింపులకు లొంగవలసి యున్నది. పత్రిక ప్రకటించుటకై అనుమతి కోరినచో పలువురి కాలాభంగము కలుగుచున్నది. ఇక మతస్వాతంత్ర్యమన్నచో దినదినము నాము మాత్రావశిష్టమగుచున్నది. పరమాత్మకు తనకు నచ్చినరీతిని పూజించుటకు స్వతంత్రత కలదుకాని దేవాలయోత్సవములు జరుపుటకును, మతప్రచారము చేయుటకును, ప్రభుత్వమువారి అనుమతి పొందవలయును. దేవాలయముల పూజారులు అనుమతికై ప్రభుత్వకచ్చేరిలకు దిరుగవలయును. వ్యయప్రయాసములు కోర్చవలయును.

మన రాష్ట్రమున పూర్వముష్టి అంశములు లేకుండెడివి. ఇవి యీనాలుగైదు సంవత్సరముల క్రిందటనే కల్పింపబడినవి. ప్రజలు విద్యావంతులగుచున్నకొలది స్వాతంత్ర్యేచ్ఛ హెచ్చుచున్నదని కాబోలు. ఉన్నవికూడ లాగుకొనబడినవి. దేశమునందే దో [illegible] జరిగినను లేక అశాంతి ప్రబలియున్నను ప్రభుత్వమువారు తన్నివారణకై తాత్కాలికముగ చట్టములు గావించవచ్చును కాని పైన సూచింపబడిన గస్తీలు శాశ్వతశాసనము [illegible] మన దురదృష్టమనక తప్పదు.

### శాసనసభ

మనరాష్ట్రమున శాసనసభగలదు. ఏముగ్గురనలుగురో తప్ప మిగతాసభ్యు లందఱును ప్రభుత్వాధికారులే. ఈసభకు శాసనములఁజేయు టకు స్వయముగ యెట్టి అధికారములేదు. ఆదాయ వ్యయపట్టిక [illegible] తయారుచేయబడి శ్రీనిజాం ప్రభువుగారి ఆజ్ఞకై పంపబడును. రాష్ట్రపరిపాలనావిషయమున ఏదో ప్రశ్నలడుగుటకును, ప్రజాభివృద్ధికై ఏదేని విషయము ప్రతిపాదించుటకును, ఈసభకు సంబంధములేదు. మనము నితరులు [illegible] బ్రిటిష్ భారతశాసనసభ యొక్కయు, రాష్ట్రీయశాసనసభలయొక్కయు, చర్చలను జదువుచున్నాము. ప్రజాప్రతినిధులు చేయుసేవను గమనించుచున్నాము. కాని మన [illegible] రాలేదు. ప్రస్తుతశాసనసభను [illegible] సుమారు పదునాలుగుసంవత్సరముల క్రిందట [illegible] అనుమానమై కొంతకార్యము జరిగెను. కీ [illegible] బాలకృష్ణారావు ఈవిషయమున [illegible] సూచించియుండిరి. అంతటితో [illegible] ప్రతినిధులైనను శాసనసభయందు [illegible] [illegible] కాలము మొదలుగా [illegible] సంస్కరణలలో శాసనసభయందు [illegible] ఇతరులు [illegible] [illegible] సభలందు మైనారిటీ, తరువాతగ [illegible] బరోడా, [illegible] సుదేశములలో గలవు ప్రజాప్రతినిధులందు [illegible] నేను అభిప్రాయములను వెల్లడించుచుంటిని.

### పురపాలక సంస్థలు

మనరాష్ట్రమున రాజధానియగు హైదరాబాదు నగరమునందుమాత్రమే పురపాలకసంఘము గలదు. ఇటీవల ఏర్పడిన ఘుమువంది ప్రజాప్రతినిధులను చేర్చుకొనుటకై శాసనముగావింపబడినది. హైదరాబాదు నగరము ౧౩ భాగములలో విభాగింపబడినది. ప్రతిభాగమునకు ప్రతినిధియొక్కరొకరు ఎన్నికబడును. ఎన్నికలీ సంవత్సర మారుజూనుగజరుగునని తెలియుచున్నది. ఈశాసనము ననుసరించి ప్రజాప్రతినిధుల సంఖ్యస్వల్పముగా నున్నది. ఈసంఖ్య ద్విగుణీకరించినగాని తగినంతమంది ప్రజాప్రతినిధులెన్నుకొనుట కవకాశముండదు.

మన జనపదములకు జిల్లావారు హైదరాబాదు గాక గల్బర్గా, ఔరంగాబాదు, గుల్బర్గా, అమరావతుల లోపల వెలసి యున్నారు. [illegible] హైదరాబాదు [illegible] పురపాలక సంఘములు తేరవలయును. ప్రస్తుతమున్న లోకల్ఫండు కమిటీలు నగరారోగ్య విషయమున తగినట్లు పనిచేయుటలేదు. వానికట్టి అవకాశముకూడ లభించుటలేదు. కనుకనే స్థానిక పురపాలకసంఘములు నెలకొల్పుటయవసరమైనది. వీటిని సమర్థతతో నిర్వహించుటకు విద్యావంతులు కావలసిన సంస్థలు అత్యవసరము. ప్రజాప్రతినిధుల నుండియే ఎన్నుకొనబడవలయును. ప్రజలకు తగినంత ప్రాతినిధ్యము నొసగవలయును. జిల్లాప్రధాన స్థలములయందును, తాలూకా ప్రధానస్థలములయందును, లోకల్ఫండు కమిటీలలో ప్రజాప్రతినిధులకు తావొసగవలయును.

### పంచాయితీ బోర్డులు

బ్రిటిష్ ఇండియాలో పంచాయతీ బోర్డులు చాలకాలమునుండి గలవు. వీనివలన అనేకచోట్ల ప్రజలకు సహాయము కలుగుచున్నది. ఇట్టి బోర్డులు మనరాష్ట్రమునందు గ్రామములలో నుండుట ముఖ్యము. ప్రజలకును సివిల్ తగాదాలు ఒక పరిమితవరకు ఈ బోర్డులందు పరిష్కరించుకొనవచ్చును. అవసరవ్యయము పరిమితము తగ్గిపోవును. ఈ బోర్డులద్వారా గ్రామాభివృద్ధికై ఇతరపనులనుకూడ నిర్వహించవచ్చును. గ్రామములలో విస్తృతమైనను ప్రజలకు గ్రామ వ్యవహారములు పరిష్కరించుకొనుటకై అవకాశము కలిగినది. ఈపద్ధతులయందు మన ప్రభుత్వమువారు మాని ప్రజలు విద్యావంతులగు కొలది వారి బాధ్యతలు వారికే యప్పగించవలెనని సూచించియున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయము ఫలితముగ విద్యావంతుల సంఖ్య హెచ్చుచున్నదని ప్రభుత్వమువారే ఒప్పుకొనుచున్నారు. అట్టియెడ ప్రజలు బాధ్యత వహించుకాలమాసన్నమైనదనియే చెప్పవచ్చును.

### ప్రాథమిక పాఠశాలల శాసనము

మనరాష్ట్రమున ప్రజలు ప్రభుత్వమువారు కేవలము పాఠశాలలు నెలకొల్పరాదు. ఇట్టిశాసనము విద్యాశాఖవారి సుమారు తొమ్మిదిసంవత్సరముల క్రిందట గావింపబడినది. ఎన్నియో కొన్ని పాఠశాలలు ఈ శాసనము ననుసరించి ఎత్తివేయబడినవి. ఇప్పుడు గ్రామములలో వీధి బడులు తగ్గిపోయినవి. ఈ పాఠశాలలలో గ్రామ ప్రజలకవసరమైన విద్య గఱపబడుచుండెను. ప్రభుత్వపాఠశాలలు పెద్దగ్రామములలో గలవు. పల్లెటూరిపిల్లలు నిరక్షరాస్యులగుచున్నారు. జాగీర్దారు గ్రామములను బట్టి ఇంకను అధోగతియందున్నది. మన ప్రభుత్వమువారున్నత విద్యకై హెచ్చు మొత్తము ఖర్చుచేయుచున్నారు. ఇటీవల ఉన్నతవిద్యకూడ అందరికి అందుబాటులోలేకుండ కట్టుదిట్టము చేయబడినది. దనికి కారణమేమో గోచరించుటలేదు. నూతన ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పబడుటలేదు. ఇంతవరకు సాగింపబడినవానినే బలపరచు మన్నానుని విద్యాశాఖాధ్యక్షులు వాక్రుచ్చుచున్నారు. ఇట్టి విపరీతపరిస్థితులు మనరాష్ట్రమందు జరుగుచున్నవి కాని వేరొక దేశమందునుగానరావు. కనుక ప్రాథమిక విద్యాప్రచార మత్యంతావశ్యకమైయున్నది.

### ముగింపు

పైన మనరాజకీయావసరము ముగింపులేనియో సంగ్రహముగా వివరించి యున్నాను. వీనిని బడయుటకు మనమహారాష్ట్రము కృషిసలుపవలసి యున్నది. అధికారులైనను అప్పు పెట్టదని సామెత కలదుకదా మనము కోరనిది ప్రభుత్వమువారు ప్రసాదించరు. మన ప్రభువుగారు దయామయులు. విద్యావిషయక విధానము ప్రజలకు ఉపయుక్తముగ పరిపాలించుచున్నారు. వారు పీడితుల మనస్సు గ్రహించి ప్రభువుగారు భూమిశిస్తులో మాఫీ యొసంగినారు. దేశాభివృద్ధికై విద్యాలయములకు ధనము నొసంగుచున్నారు. అట్టియెడ మన ప్రాథమిక హక్కులనొసగుటను, బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పుటను, వీరు ముఖ్యముగావిన్న వించుకొనిన తప్పక నొసగగలరు. పరమాత్ముడు మనకట్టి పనువుయము త్వరలో గూర్చుగాక!

---

## జిల్లాల వార్తలు

## వరంగలు వార్తలు

(విలేఖకుడు)

### అనాథ మరణము

౧౫—౮—౪౩ ఫ—

(౧) విజయనగర నివాసస్థుడైన నొక బ్రాహ్మణోత్తముడు, బియే పరీక్షలో కడతేరినవాడున్ను సంస్కృతము అభ్యసించినవాడును, విజయనగర సంస్థానములో రివిన్యూ యిన్సుపెక్టర్ పోలీసు సబుయిన్స్పెక్టర్ పనులను నెరవేర్చినవాడును ఏదో కారణమువల్ల అధికారపు పనులను గృహస్థాశ్రమమును వదలి సన్యసించి దేశములు తిరుగుచు వరంగలుకువచ్చి ౫—౬ సంవత్సరములనుండి ఇచట నివాసముచేయుచు యీ సంవత్సర చైత్ర బ॥ ౧౩ బుధవారమునకు సరియగుచు ౮ ఖుర్దాదు ౧౩౪౩ ఫసలి తారీఖున వరంగల్లు స్టేషనువద్ద పోచమ్మగుడి సమీపమునందున్న బావివద్దకి వచ్చి అకస్మాత్తుగా మరణించెను. పోలీసువారలు పంచనామాచేసిరి. ప్రేత సంస్కారమునకై బ్రాహ్మణులను రమ్మనిరి. కాని వారురాలేదు. మ॥ రా॥ కొమరవెల్లి కొలయ్య వేములలక్ష్మయ్య సాహుకార్లు తమ సొంతడబ్బును వ్యయపెట్టి జనసమాధిని గావించిరి. అనాథ ప్రేతసంస్కారము కావించిన పుణ్యమును వీరుగాంచిరి.

### అన్నదానము

వరంగల్లులో గిర్మాజీపేట నర్సుపేట బాజారువద్ద ౪౧ సంవత్సరములకు పూర్వము మ॥ రా॥ గాంజీ రాంచందర్రావు, శీతారాంరావు దేశముఖులగారిచే స్థాపింపబడిన శ్రీమహాంజనేయుల దేవాలయమునకలదు, వేసవిలోన పూజావిధానములు జరుగనందులకు మ॥ రా॥ కటికనర్సయ్య ఉప్పులశ్రీనరిసయ్య హుండేకారి లక్ష్మినారాయణ, పుల్లూరు రాజారాం సాహుకార్లు సుమారు ౪౦౦ రూప్యములు వ్యయపెట్టి సంప్రోక్షణ విధానము ౩ దినములు జరిపి యీసం॥ చైత్ర బ॥ ౩౦ శుక్రవారమున సర్వజనులకు అన్నదానము జర్పిరి.

## బచ్చన్నపేట వార్తలు

### ఉద్యోగస్థితి

(ఒక విలేఖరి) ౯—౮—౧౩౪౩ ఫ.

సిద్దిపేటలో చేరిన బచ్చన్నపేట ఆలీ నవ్వాబు యిక్తిదారుద్దీను ఖాన్ బహాదరుగారి యిస్టేటులో చేరినది. ఇచట మీరషలాకానుండి మొహ్మదుఖాసిం అలిసాహెబ్‌గారు తహశీల్‌దారుగా పనిజేయుచుండిరి. ఇప్పుడు యీజాగీర్ సదర్ దఫ్తరులో సహాయ పనికూడ చూచుచుండిరి. వీరు రెండుపైల పనులు ఈశ్వరనుగ్రహముగా చక్కబెట్టుచు బీదరైతుల ప్రేమానురాగమును జూరగొనుచుండిరి. వీరు యిస్టేటులో ౫౦ సం॥ల నుండి పనిజేయుచున్నారు

### కాలస్థితి

ఈగ్రామమునందు రెండు పెద్ద చెరువులు కలవు దాదాపు ౧౦—౧౫ సం॥నుండి చెరువులకు నీరు రాక తాబీఫసల్‌వరకు ఎరువులేక తాబీకాస్తు ఆయియున్నది. కాని మరికొన్ని గ్రామముల బాధలు నిష్టపడి చివరకు ఆయాబాధ నివర్తించియుండెను. ఇచట బాగేరు ప్రభుత్వమునుండి సర్కారుపైన ఏటాయిచేసికొనువాడుకకలదు. యిప్పటి కాలానుసారము బీదరైతులకు సిస్తు చెల్లించుటకు సదరు అనుగ్రహించునని తలచుచున్నారు.

### అగ్నిభయము

చ ౭—౭ కట్టేట్టే సాయంకాలము ౫ ౧౦ సమయములో పంచమురాయి వీథులలో అంబుజాలలసాయిగా మరియు కేసీగాఅనువారిండ్లు పూరిగుడిసెలు ఎట్లులనో నిప్పుఅంటుకొని అవి దగ్ధమయ్యెను. ఈనష్టము దాదాపుగా వంద రూపాయలని తెలియుచున్నది

### స్ఫోటకము

మాగ్రామములో మరియు చుట్టుపట్టు గ్రామములలో అమ్మవారు ప్రవేశము అయినది. కాని జనులు అందరు క్షేమముగా యున్నారు

---

### పశుపాతము

ఒక విలేఖరి

(ఒక విలేఖరి)

మానుకోట యిలాకా కొర్వి యను గ్రామపు మాలవాండ్లయిండ్లు సుమారు ౭౫ కాలినందున ఆమాలవాండ్రు యిప్పుడు ఎండకాలమగుటచే పిల్లలతో కూడ ఎక్కువ బాధపడుచున్నారు ఈకష్టములనుగూర్చి తహశీల్దారుగారివద్ద మొఱపెట్టగా, వారు అటవీశాఖాధికారులకు వ్రాసిరి. పర్యవసానమింకను తెల్యుటలేదు.

### కోమటి దంపతులకు తురక దేవుని దర్శనము

(ఒక విలేఖకుడు)

ఆన్నారమువద్ద ఏకోసాబ్‌పట్టకు ఒక కోమటి సంతానమునకై వెళ్లి ౬ మాసములుండి తర్వాతమానుకోటవద్ద అనంతాపురమునకు వచ్చెను. ఆతర్వాత ఒకనాడు తురక వేషముతో ఏవరో దర్శనమిచ్చి ఆకోమటికిని అతని భార్యకును సులీజము దలిచ్చి మాయమయ్యెనట. ఇపుడు అనంతాపురములో పక్షులగ్రకారము సమాజు చేయుచున్నారట.

## పంబలివానికి చావుబెదరింపు

### గ్రామాధికారుల మూడ విశ్వాసము

(ఒక విలేఖరి)

కాజీపేటకు సమీపమునయున్న మల్లకపల్లె గ్రామములో స్ఫోటకబాధ యెక్కువగానుండ ఆగ్రామపు పంబలివాడను బండమల్లయ్య పూర్వమువలె అనపెట్టినను స్ఫోటకము తగ్గలేదు. అందుపై గ్రామాధికారులు కోపముతో పంబలివానికొట్టెదము చంపెదముఅని యింటివద్ద అడుమాండ్రను బెదరించుచున్నారు.

## స్త్రీ పురుషుడగుట

(ఒక విలేఖరి)

కరీంనగరు జిల్లాలో పర్కాలయందు సూదపల్లి నరిసింహుల తమ్ముడు పోచాలు తిననూరురగు ముత్యాలపల్లి అనిశపచ్చెర్లలి కొడుకునకునయిచ్చి పెండ్లిచేసి యుక్తవయస్సు వచ్చినపిమ్మట గర్భాదాన ముహూర్తము నేర్పాటుచేసెను. అప్పుడు ముత్యాలపల్లి స్త్రీగాక పురుషుడని బైటపడెను అంతట వరుడు పిల్లతండ్రిని పెండ్లిపైకమీయుమని బాధించెను. ఇపుడు ధగ్నాకుడైనవరుడు హైద్రాబాదునందు పింగిలి కోదండరామారెడ్డి దేశముఖుగారివద్ద గుజ్జుప్రనొకరిజేసి పైకము సంపాదించుకొనిన తర్వాత మరల పెండ్లిజేసికొనను న్నాడని తెలియుచున్నది

కాజీపేట స్టేషనువద్ద పెద్ద బండపగిలి కొండిడుగుల సంపుపడినది అందులో గట్టుమల్లన్న ప్రవేశించినాడని శివశక్తిగల ఒక మాదిగె స్త్రీ ఆవేశమువచ్చి చెప్పుచున్నది. ఈసంగతి పూర్తిగా విచారించగా ఆగుండుకు పూర్వము రెండుగొప్పరంధ్రములుచేసి వాటినిండుగా తుపాకిమందు నింపియుండవచ్చునని అనుకొనుచున్నారు. మరికొందరిది దేవునిమహాత్మ్యమనుచున్నారు.

### గ్రామాధికారులు- రైతుల మనస్పర్థలు

(ఒక విలేఖరి)

వరంగల్ తాలూకా మఖ్తాకూనూరు రఘునాధపల్లిలో మూడు సంవత్సరములనుండి రైతులకును గ్రామాధికారులకును సరిపోవుటలేదు. తులసైరి తిరుగుబాటువల్ల యజమానులు ఫ్యాక్టరి మొకద్దమాలు ఖాయంచేయించిరి మూడు సంవత్సరమలనుండి రకములు మఖ్తాదారుకు కట్టక కోవాపరెటివ్ బ్యాంకులోనున్నవి

---

## హత్యలు! దుండగములు!!

రాయచూరు జిల్లాలో అలంపూరు పోలీసు ఠాణాకు చేరిన సకూరు గ్రామములో రాముడు సిద్దక్క ను గాయపరిచెను

వరంగల్లుజిల్లాలో ఖమ్మంమెట్టు పోలీసుఠాణాకుచెందిన విశ్వా పూరులో వరపమ్మఅనునామె మగనితోపోరాడి శిశువుతో గూడ బావిలోదూకెను. తర్వాత వారినిద్దరిని బైటికిదీసిరి

నాందేడుజిల్లాలో కాంసా పోలీసుఠాణాకుచేరిన ఘు గ్రి గ్రామమందు గకేశలాలున్ను మజికొందరును కర్రలతో కొట్టిరి ఆదెబ్బల ఫలితముగా ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో మరణము సంభవించెను

నాందేడుజిల్లాలో భస్మరయా పోలీసుఠాణాకుజేరిన కరిగామపల్లెలో నారాయణఅను నతనిశవము బావిలోనుండగా బైటికిదీసిరి ఆశవముపై రాలతో కొట్టిన దెబ్బలుండెను

బీదరుజిల్లాలో బీదరు పోలీసుఠాణాకుచేరిన ఖాదరునగరు గ్రామమందు మానక్ అనునతడు తన మామగారింటికి పోయి అచట మరణించెను శవమును డాక్టరుచే పరీక్షింపజేయగా హత్యయేకారణమను అనుమానమునకు తావేర్పడినది

మహబూబునగరు జిల్లాలో మఖల్ పోలీసుఠాణాకు చేరిన కప్లాపుగ్రామమునందు నాగయ్య యింటివాకిట నిద్రించుచుండగా ఎవరో వచ్చిచంపిరి

ఔరంగాబాదుజిల్లాలో ... హవుసుకుచేరిన మంగోలీ ఎడారిలో చెంచయ్య యస్వంతుకొట్టగా చచ్చెను,

ఈదుండగముల వివరములను పోలీసువారు శోధించుచున్నారు

### ౧౫ వ శైవమహాసభ

శ్రీ భావనామ సంవత్సర వైశాఖ శు ౭ వ తేది భానువారమునందు, (౧౯౩౪ ఏప్రిలు ౨౧,౨౨) ౧౫ వ శైవమహాసభ బెజవాడయందు దుర్గావిలాసమునందు జరుగును మహాసభకు శ్రీ లోకారాధ్యులు శివశెంకర అమృతలింగము అయ్యవార్లుగారు అధ్యక్షులుగ నుండుటకు దయతో నంగీకరించిరి అసమయమునందు పండిత సభయునుగూడుట నేర్పాటులు చేయబడును.

సహకార్యదర్శులు

కా నాగేశ్వరరావు.

ము. వీరేశలింగశాస్త్రి

---

## ప్రకటన

కట్టడములకనుకూలమగు స్థలము

నేలము వేయబడును

కావలసినవారికి ఈప్రకటన మూలముగా తెలియజేయుట యేమనగా హైదరాబాదులో హనుమదాలయ సమీపమున భూమిఅయిదు అయిటములులాల్ టేకిడివద్ద బి. స.డి.ఇ. ఏర్పాటుచేయనైనది వాటివిస్తీర్ణము వరుసగా ౧౫౦౨-౧౫౪౦-౧౫౭౨-౧౫౪౯ చదరపు గజములు. ఈఅయిటమ్ములభూమి అంతియు రోడ్డుప్రక్కనయున్నది. దీనిచుట్టుప్రక్కల (అబ్.వ.హావా) గాలి మంచిసుభద్రమైనది. ఇటువంటిస్థలము నిశ్చయముగా ప్రతిసారి లభించుటకష్టము కావలసినవారు ఈ మంచియదనను చేతినుండి జారవిడువ కుండుదురుగాక.

ఈస్థలముల నీలాము వేలము హైదరాబాదులోని హనుమాన్ దేవాలయమునద్ద ౨౯ ఖుర్దాదు ౧౩౪౩ ఫ. శుక్రవారము సాయంత్రము ౫ గంటలకు సేబారా వ్రాజపూర్తి కాగలదు

మోతిమద్

కమేటి, శివరాజబహాద్దరు ఎస్టేట్

# ౫ మందిని కొట్టి యింటిమంటలలో త్రోయుట

## ౪౦ మంది గ్రామస్థులపై నేరము

ఇప్పుడు వరంగల్లు జిల్లాలోచేరిన మధిరలో మునిసిపల్ మేజస్ట్రేటు న్యాయస్థానమునందు యెల్లుపాలెము పోలీసువారు దాఖలుచేసిన మినవోలు గ్రామమందలి ౪౦ మందిపై ౫ గురిని చంపిరను నేరము పోలీసువారిచే మోపబడినది విచారింపబడుచున్నది. పోలీసువారిపక్షమున సాక్ష్యము తీసికొనుట పూర్తియైనది. ఇంక ముద్దాయిపక్షమునను ఫిర్యాదిపక్షమునను వాదము వినవలసి యున్నది.

ప్రాసిక్యూషనువారు చెప్పునవిషయమేమనగా మినవోలు గ్రామములో 3 ఏండ్లనుండి గ్రామస్థులలో రెండుకక్షలేర్పడి వారిలో ఒకరికొకరికి కిట్టకుండెను. అప్పుడప్పుడు ఆ రెండుపక్షములవారికి తగవులాటలు జరుగుచుండెను. ఒకపక్షములో ౫ గురుమాత్రమే. రెండవపక్షములో తక్కిన గ్రామస్థులందరుగలరు. మొదటపక్షమువారు సంఖ్యను తక్కువైనను మంచి తెలివిగలవారని రెండుపక్షములవారును ఒకరిపైనొకరు నేరములను మోపుకొనుచు ఫౌజ్దారీ వ్యాజ్యములు పెట్టుటకు యత్నించుటలో రెండవపక్షమువారు మొదటిపక్షమువారిని ఓర్వజాలక వారినెట్లైనను అంతముచేయుటకు నిశ్చయించుకొనిరి. ఈసంగతియెల్లో యెల్లుపాలెంపోలీసు ఠాణా అధికారికి తెలిసినను గానీ ఆయన జరుగవలసినదానిని తప్పించలేకపోయెను.

ఇట్లుండగ ఈ మార్చి ౩ తారీఖున నేరస్థులైనవారు ఎదుటికక్షవారగు అయిదుగురితో కేసుగా పోరాటమునకు ఒకచోటకూడిరి. లాఠీలు గొడ్డళ్లు మొదలగునవి విరివిగా ప్రయోగింపబడెను. నాలుగు పంక్త్యాధికలలో అయిదుగురు పక్షమువారు ఎంతసేపని పోరాడగలరు. ఆ అయిదుగురును కొంతసేపటికి ఒక యింటిలో దూరి తలుపులు బిగించుకొనిరి. రెండవపక్షమువారంతట అయిదుగురి తలలను కట్టె కట్టె ఎంతసేపయినను తలుపు తీయబడకుండుటచే కోపముతో యింటికి నిప్పుంటించిరి. ఇల్లు కాలిపోవుచున్న సమయములో ఆ అయిదుగురును యింటిగోడ వాకదానిని ఒక ప్రక్కనుండి కొట్టి వేటికి తప్పించుకొనిరాగా బైట వేచియున్నవారు ఆ అయిదుగురిని పట్టి ఇంటి మంటలలో పడవేసిరి.

ఇంతటితో నేరస్థులకు తృప్తిలేక చంపబడినవారిలో ఒకని చెల్లెలను క్రోధముతోవారు ఒక ముసలివానితో యూరిపిలో పంపివేసిరి. అయితే నరకబడిన స్త్రీ అర్ధరాత్రివేళ ఎటో తప్పించుకొని ఆ ముసలివానితో పారిపోయి జరిగిన ఘోరమునంతయు పోలీసులకు తెలియపరచినట్లు తెలిసినది. తర్వాత పోలీసువారు హత్యలు జరిగిన చోటికి పోయి విచారించి అందరిమీదను అరెస్టులను చేసిరి. అరెస్టు చేయబడినవారిలో పోలీసుపటేలు గలడు.

---

## జాబులు

### హనుమజ్జయంతి

మ॥ రా॥ రా॥ శ్రీ గోల్కొండ పత్రికా సంపాదకులకు — అర్యా,

౧౯ సంపుటము ౧౦౦ సంచిక లో "హనుమజ్జయంతి" అను శీర్షిక క్రింద ప్రకటించిన "అంజనేయ యువజనసంఘమువారు హనుమజ్జయంతి జరుపు సందర్భమున శ్రీయుత భక్తశిరోమణి రామగిరి, వరదరాజులుగారు లంకాదహనము హరికథగా చెప్పుచుండ శ్రీసరస్వతి సంఘమువారి బాధ్యతతో ౨౦ మంది యూరేగింపు జరిపిరనియు అప్పుడు ౫ నిముషములు కథనిలుపవలసి వచ్చెననియు; దీనికి కారణమేమో తెలియదనియు వ్రాసిరి. దీనివలన కథసాగి అల్లరిచేయుటకై ఊరేగింపు పోయిరి అను దురభిప్రాయములు కలుగవచ్చును. సరస్వతీ భజనసంఘమువారు సికింద్రాబాదు రెజిమెంటల్ బజారులో భక్తాంజనేయ సంఘముజరుపు జయంతి మహోత్సవములో భజనచేసి మాష్కోల్ బజారులో హనుమజ్జయంతి ఉత్సవము జరుగుచున్నదనియు. అక్కడ రామగిరి వరదరాజులుగారి హరికథ యుండుననియు, మార్గమున భజనచేయుచు పోయినచో వారిమనస్సును మెప్పించవచ్చుననియు తలచి అక్కడికిపోయిరేగాని మరిదేనికిగాదు. నిజమింతియ.

---

### మహాత్ముని ఉపన్యాససభలో అల్లరి

మహాత్మా గాంధిగారు సికింద్రాబాదు, వచ్చినప్పుడు, కర్బలా మైదానములో, సాయంత్రం ౬—౩౦ నిముషములకు మీటింగుపుండెను. సభాస్థలముచుట్టు పెద్దపెద్దబొంగులు ప్రజలగుంపు రాకుండా అడ్డంకోకుండ యేర్పాటుచేయబడెను. వాలంటీర్లు బొంగులుకట్టిన స్థలములో రెండుగజములకు ఒక రుచొప్పున సుమారు రెండువందల వాలంటీర్లు నిలువబడిరి. శాంతముగా సుమారు అరుగంటలవరకు యేయల్లరిలేకుండా జరిగెను. తరువాత కొంతమంది తుంటరులు అచ్చటకట్టబడిన బొంగులతాళ్ళువిప్పి వాలంటీర్లు శాంతముగా యెంతచెప్పినను వినక బలవంతముగా లోపలికి రామొదలుపెట్టిరి. ప్రత్యేకముగా స్త్రీలకొరకు యేర్పాటుచేసిన స్థలము వైపు రామొదలిడిరి, ఇది చూచి అచ్చటివాలంటీర్ల కేప్టనుగార్లగు, రమణలాల్, భాంబాయి రాంరావు సత్యనారాయణ గుప్తగార్లు ప్రజలగుంపును రాకుండా చేయవలయునని యెంతప్రయత్నించినను, వినక ప్రజలలోకొంతమంది కర్రలతో, రాళ్లతో వాలంటీర్లకు విసరుట మొదలుపెట్టిరి. కొంతమందికి దెబ్బలుకూడ తగిలినవి, ఇట్లుహౌర్జన్యము ప్రజలుచేసినప్పటికి, వాలంటీర్లుశాంతముగా ప్రజలను రాకుండాచేసిరి. ఇకముందు యిటువంటి విషయములలో ప్రజలుయెప్పటికి యిట్లుచేయకుండు గాకయని ప్రార్థించుచున్నాను.

ఈఅల్లరికి మూలకారకులు కొంతమంది వైశ్యులు బ్రాహ్మణులు. అని ఫోగట్టా తెలిసి నప్పటికి వారిపేర్లు వ్రాయకూడదని వ్రాయలేదు.

ఇట్లు
ఒకరు

---

## గస్తీనిషాన్ ౫౩ మునిసిపలు ఎన్నికలకుఅడ్డు

### (మన్యాందు పత్రికయొక్క అభిప్రాయము)

కొన్ని మాసములకుపూర్వము మేము గస్తీనిషాన్ ౫౩ ను క్రొత్త పురపాలకసంఘశాసనమును ఏకముగాచేసి ఆలోచించవలసినదని ప్రభుత్వమువారికి సూచించియుంటిమి. గస్తీనిషాన్ ౫౩ ప్రకారము ఏబహిరంగ సభయు సెలవుపొందనిది జరుపగూడదు. ఒకవైపున ఈగస్తీప్రకారము ముందుగా సెలవు పొందనిది బహిరంగసభ జరుపగూడదు, ఇక రెండవవైపునచూచితిమా, పురపాలకసంఘమునకై సభాసదులను ఎన్నుకొనుటకు బహిరంగసభ జరిపిననేకాని జయప్రదము కాజాలదు. పత్యర్థులగువారు ప్రతిపోటరు వద్దకిపోయి సమ్మతి సంపాదించుట యవసరము కనుక బహిరంగసభలుచేయుట తప్పనిసరి యగుచున్నది. అట్టిపనులచేసి ఆసభలలో అభ్యర్థులగువారు తమకార్యక్రమమును చూపి ప్రజాభిప్రాయమును సంపాదించవలయును. తమపక్షమున వోటునిచ్చుటకై అభిప్రాయము కలుగజేయవలయును, వోటరులతో పరిచయముకలిగించుకొనవలయును ఈకార్యమ్ములు, కొంతవరకు పత్రికాముఖమున నెరవేర్పబడునుకాని అసాధనముకూడ వ్యర్థమేయగును, పిలువబడగా, వోటునిచ్చువారందరును చదువుకొన్నవారు కారు. ఆంధ్రులలోను పత్రికల జూపుటయును మనవారికిగల యుత్సాహము సంగతి చెప్పవలసిన పనియేలేదు.

బహిరంగసభలను సమావేశపరచుటయందును, జనులను సమావేశపరచుటయందును గస్తీనిషాన్ ౫౩ గొప్ప ఆటంకముగానున్నదియైన, మనము చేసికొను ఎన్నికలయు దార్ఢ్యమైనవి కాజాలవు, నగరపాలనమున ప్రబోధముకలుగుటకై యేర్పాటైన యెన్నికల ముఖ్యోద్దేశము అట్టిప్రబోధము ఈగస్తీయుండగా కలుగజాలదు

ప్రస్తుతము గస్తీనిషాన్ ౫౩ ను పూర్తిగా రద్దుపరచుట అసంభవమయినచో పురపాలక సంఘమునకుగూర్చిన ఎన్నికల సభలవిషయమున ఈగస్తీయొక్క ప్రయోగములేకుండ చేయుట విధాయకము. ఇదియూగా వీలులేనిపక్షమున, పురపాలనము, నగరనివాసము, పౌరులహక్కులు అనువిషయములుతప్ప యితరవిషయములను గూర్చి ఉపన్యసించగూడదను నియమముతో, కొత్వాలుగారు అభ్యర్థులగువారికి ఎక్కడతలచినచో అక్కడఎన్నిసారులు తలచినచో అన్నిసారులు ఎన్నికలసభలు జరుపవచ్చునని సెలవియ్యవలసి యుండును.

కొలవ్యవధిచాల తక్కువగానున్నది. కనుక పురపాలకసంఘముయొక్క కమీషనరుగారు ఈ సమస్యవిషయమున వెంటనే శ్రద్ధవహించి త్వరగా ప్రత్యేకసౌకర్యములు సభలవిషయమున కలిగించగలరని మేముఆశించు చున్నాము.

---

(ఎనిమిదవపేజి తరువాయి)

మరికొందరు సంస్థానప్రజల కష్టములను ప్రజలకేగాక ప్రభుత్వమునకుగూడ తెల్పుటకు వీలగునట్లు సవరణ నామోదింపవలసినదని వాదించిరి. హెయిగుగారు జవాబిచ్చుచుజరిగిన దానినిజరిగినట్లు నిష్పక్షపాతబుద్ధితో వర్ణించు పత్రిక పైచర్యగైకొనబడదనిరి.

తుదకీసవరణయు ఓడెను

తర్వాత ౫ వదఘావలన బ్రిటిషుయిండియాలో మేజస్ట్రేటులకు లభించుకొన్న అధికారములు మితిమీరియున్నవనియుఅవి దుర్వ్యయము చేయబడగలవనియు అందువలన మేజస్ట్రేటులకంత అధికారమొసంగ రాదనియు నవ్వలాయ్ గారు సూచించిరి సంస్థానాధిపతులు ఏజంట్లను నియోగించెదరనియు ఈఏజంట్లుతమ పనులను నిల్పుకొనుటకై నిర్దోషులపై న గూ డ కే సు లు పో ని చే రు ము ల కే స్తి వారిని మేజస్ట్రేటుల పాలుజేయవచ్చుననియు చెప్పిరి. మద్రాసులోనొకడు ఉత్తర హిందూస్థానమందలి యొకసంస్థానమునకు గిట్టనిపని జేసినందుకు శిక్షార్హుడగునాయని మొదలియారుగారు శంకించిరి. అబ్దుల్ అజీజ్ గారు సంస్థానప్రజలు బ్రిటిషు యిండియాలోచేరి తమ సంస్థానమునకు కలిగించుచున్న ఆటంకముల నుదాహరణముగా బేర్కొనిరి. ఒక సంస్థానప్రజలు బ్రిటిషు యిండియాలోచేరి అసంస్థాన ప్రభుత్వమునకు భూమిపన్ను చెల్లింపరాదని తీర్మానించినచో ఆ తీర్మానమువల్ల ఆ సంస్థానము నిర్వహించవలసిన పనికి ఆటంకము కలుగుననియు. అటువంటిసమయములకు ఉపయోగించుటకై చేయబడిన నీ ఏర్పాటనియు వారు వివరించిరి.

రాజకీయసభలనుజరుగనియ్యకుండటవలనను ప్రజలపై వ్యయములపై చర్చిల్లుచల్లుటకును ప్రభుత్వమువారు తలపెట్టుచున్నారనియు సర్ అబ్దుల్ రహింగారు ఆక్షేపించిరి ప్రజలు తమహక్కులను దుర్వినియోగము చేసిరని న్యాయస్థానములలో రుజువుచేసిననేకాని అహక్కులను తీసివేయవలదనియు సర్ అబ్దుల్ రహింగారు ప్రార్థించిరి. రంగయ్యార్ గారు శాసనములో అభాగమునుతీసివేసినచో శాసనమునంతయు త్రోసివేసినట్లేయనియు,సంస్థానములను ఫెడరేషనులోనికిఆకర్షించుటకై శాసనమును మొత్తముగా ఆమోదించవలసినదనియు చెప్పిరి

ఆయా రాష్ట్రములయొక్క ప్రభుత్వమునకు నిజముగా ఉపద్రవసమయము వచ్చెనదనితలచినగాని ఈదఫా క్రిందచర్య గైకొనబడదనియు, మొదటఒక అసాధారణప్రకటనజేసి ఈదఫాను ఒకజిల్లాకు వర్తింపజేసినగాని అది అమలుకు రాదనియు. ఈప్రకటనకుపూర్వము రాష్ట్రప్రభుత్వమువారు రాజకీయశాఖద్వారా సంస్థానములోని పరిస్థితులను జిల్లామేజస్ట్రేట్లద్వారా బ్రిటిషుయిండియాపరిస్థితులను కనుగొనబడుననియు హెయిగుగారు అభయమిచ్చినపిమ్మట సవరణ నిరాకరింపబడెను,

ఏప్రిల్ ౧౧ వ తేది చర్చముపూర్తిగా మరియొకసారి యివ్వబడును.

---

### హాలీ కల్దారు మారకము

(మిస్టర్, జి, రఘునాధ్ మల్ బ్యాంకు రేటు)

18—4—1934.

నూరు కల్దారు రూపాయల కొనుగోలు
ధర హాలీ రూ. ౧౧౬—౧౫—౦

నూరు కల్దారు రూపాయల అమ్మకపు
ధర హాలీ, రూ. ౧౧౭—౦—౦

---

### హైదరాబాదు బజారు ధరలు

(కోఠారపు, లక్ష్మీనరసయ్య ఉస్మాన్ గంజి)

15—4—1934

| | | | |
|---|---|---|---|
| గోధుమలు.—జెలాల్య | మొదలు | పల్లా1కి | 12- 8-0 |
| " | వరకు | | 13- 0-0 |
| బియ్యము:—దొడ్డువి | మొ | | 10- 8-0 |
| | వరకు | | 11 -0-0 |
| ,, సానకరాంలు కొత్తవి | మొ | | 11- 0-0 |
| | వరకు ,, | | 11- 8-0 |
| డిటో | పాతవి మొ | | 13- 0-0 |
| " | వరకు | | 13- 0-0 |
| ,, క్రిచిసాంబారులు | కొత్తవి,, | | 12- 0-0 |
| డిటో | పాతవి ,, | | 15- -0 |
| ,, రామసాగరాలు | కొత్తవి | | 10-12-0 |
| డిటో | పాతవి | | 11-12-0 |
| ,, పిచోడీలు | మొదలు | | 20- 0 |
| డిటో | వరకు | | 25- 0 |
| కందులు | చిన్నవి | | 8- 4 |
| కందిపప్పు | పెద్దది | | 12- 8 |
| | చిన్నది | | 11-12- |
| పెసలు | | | 8 -4 |
| పెసలపప్పు | | | 13- 0-0 |
| నల్లపెసలు | | | 5- 4 - |
| మినుములు | | | 7- 0 - |
| మినప పప్పు | | | 12- 0 - |
| ఉలవలు | | | 4- 4- |
| జొన్నలు | | | 6- 4 |
| శిరిసెనగలు | | | 11- 0- |
| సిరిసెనగ పప్పు | | | 14- 4- |
| పుప్పు | | | 11-12-0 |
| తవుడు | | | 3- 8-0 |
| పత్తిగింజలు | మొ | | 5-12-0 |
| | వరకు | | 6- 0-0 |
| అలచందలు | | | 7- 0-0 |
| అనుములు | | | 6- 0-0 |
| బటానాలు | | | 6-12-0 |
| బెల్లము | | | 15- 0-0 |
| | వరకు | | 16- 0-0 |
| ఎఱ్ఱచెక్కెర | | | 15- 0-0 |
| వేరుసెనగ గింజలు చిన్నవి | మొ | | 8- 4-0 |
| పసుపు | | | 14- 0-0 |
| మిరపకాయలు | మొదలు ,, | | 45- 0-0 |
| | వరకు ,, | | 50- 0-0 |
| చింతపండు | మొ | | 7- 0-0 |
| | వరకు | | 8- 8-0 |
| మెంతులు మంచివి 16 సేర్లకు | | | 1- 8-0 |
| అల్లం 12 సేర్లకు | మొదలు | | 1- 0-0 |
| | వరకు ,, | | 1- 4-0 |
| వేరుసెనగనూనె | | సే 12 కి | 2- 2-0 |
| నెయ్యి | | సే 40కి | 38- 0-0 |
| తెల్లగడ్డలు | మొ | సే 12 కి | 1- 4-0 |
| ఎఱ్ఱగడ్డలు | పల్లా1కి | మొదలు | 4- 8-0 |
| | | వరకు | 5- 0-0 |
| మద్రాసు చక్కెర | దొడ్డుది | | 1- 6-0 |

## తగింపుచందా

౧ ఖుర్దాదు ౧౩౪౩ ఫ॥ నుండి ౧ తీరు ౧౩౪౩ ఫ॥ వరకు, అనగా ఖుర్దాదు నెలలో క్రొత్తగాచేరు చందాదారులకు, సంవత్సరమునకు రు ౬-౦-౦ లకే మాపత్రిక పంపెదము. మంచి సమయము. ఆల సించినచో తరువాత నిరాశచెందెదరు.

వ్యవస్థాపకుడు



## పురపాలకసంఘపు ఎన్నికలు:

# పౌరుల బాధ్యత

హైదరాబాదు నగరముయొక్క చరిత్రయందు మొట్టమొదటిసారి పురపాలక సంఘముయొక్క సభాసదుల ఎన్నికలు కొలదికాలములో జరుగబోవుచున్నవి. ఇంతకుపూర్వము సంఘములో మిగిలియున్న సభాసదులే ప్రతిసంవత్సరాంతము క్రొత్తసభ్యుల నెన్నుకొనుచుండిరి. అది మంచిపద్ధతి కాదనియు, నాగరిక రాష్ట్రములందుండు విధానము ననుసరించినదిగా నుండదనియు, నగరమున పన్నులు చెల్లించువారు పురపాలక సభాసదులను ఎన్నుకొనుట విధియనియు ఇటీవల వివరములతో నొక క్రొత్త శాసనము మన ప్రభుత్వము అంగీకారముతో వెలువడిన సంగతియు, ౧ ఆజూరు ౧౩౪౩ నుండి ఆశాసనము అమలులోనికి వచ్చినదనువార్తయు గోలకొండపత్రికా పాఠకులకు విదితమైయున్నది. ఇంతేకాక మన పురపాలక సంఘములో మొత్తము ౩౬ సీట్లుకలవనియు వానిలో ౧౩ మాత్రమే ఎన్నుకొనబడుటకు ప్రత్యేకింపబడినవనియు కూడ సర్వజన విదితము. ఇది అంతగా సంతోషింపదగిన విషయము కాదు. ఎట్లనగా, ఎన్నుకొనబడు సభాసదుల సంఖ్య చాలతక్కువ కనుక వీరందరేకీభవించి చెప్పిన ప్రతిపాదనము సహితము నెగ్గునని గట్టిగా నమ్ముటకు వీలులేదు. అట్లయినను, “మూనుతేన్ని దేశమునందు అముదపుచెట్టు మహావృక్షమే” అనునట్లు మనము దొరికినదానితో ప్రస్తుతము సంతోషింతము, గత్యంతరము లేదు.

మనకు లభించిన ఈ ౧౩ సీట్లకొరకు అభ్యర్థులు అప్పుడే నిలచుచున్నారు. నగరమందు ౧౩ విభాగములు ఏర్పరుపబడినవి. కనుక ఒక్కొక్క భాగమునకు ఒక్కరుమాత్రమే ఎన్నుకొనబడెదరు. అయినను పురపాలక సంఘమున ప్రవేశించి నగరసేవ చేయవలయునను ఉత్సాహముకలవారి సంఖ్య హెచ్చుగా నుండినందున ప్రతిభాగమునందును ఒకరికంటె నెక్కువ మంది పోటీ చేయుటకు అవకాశము కలదు. ఇట్టి సందర్భములో ఓట్లిచ్చువారు తమ బాధ్యతను గుర్తించి యోగ్యతలవారినే ఎన్నుకొనవలెను గాని మోమోటము చేతనో ఇతరవిధమగు ఆకర్షణవలననో సభాసదులకు వోట్లనిచ్చిన యెడల పౌరధర్మము పూర్తిగా చెల్లదు. ఈవిషయమున “రైయతు” పత్రికయం

## గోలకొండ సంవత్సరాది సంచిక.

భావనామ సంవత్సర అధిక వైశాఖ, బ౯ సోమవారము (౨వ తీరు ౧౩౪౩ కు సరియైన. ౭ వ మె ౧౯౩౪) తేదిన వెలువడును. ఇందు సాంఘిక, రాజకీయ భాషావిషయకములగు పెక్కు వ్యాసములు ప్రచురించబడును. ప్రత్యేకముగ నిజామురాష్ట్రమును గురించిన వ్యాసములిందు చాల వ్రాయబడును అనేకవిద్వాంసులు, ప్రముఖులు దీనికి వ్యాసములు వ్రాసిపంపియున్నారు. ఆంధ్రదేశమునందంతటను, ముఖ్యముగ నిజాము రాష్ట్రమున నీసంచిక విరివిగా ప్రచారమునందగలదు. ప్రకటనలు పంపువారికిది మంచితరుణము. ప్రకటనల రేట్లు వెంటనే వ్రాయుడు!

మేనేజరు

గోలకొండ పత్రిక.

(తోపుబజారు, హైదరాబాదు [దక్కను]

దు వెలువడిన యొక లఘువ్యాసము నీక్రింద పొందుపరచుచున్నాము.

“మన పురపాలక సంఘమునకు సభాసదులు త్వరలో ఎన్నుకొనబడ బోవుచున్నారను సంగతి జనులకు తెలిసియుండవచ్చును. శాసనము ప్రకారము నగరము ౧౩ భాగములుగా భాగింపబడియున్నది. ఆయాసమూహ భాగములకొరకు సముద్ధరను ఎన్నుకొను హక్కు పురవాసులకు యియ్యబడియున్నది. వోటుయొక్క విలువను గ్రహించి దానిని ఉపయోగించినపక్షమున పౌరులు తమయొక్కయు తమపిల్లలయొక్కయు విద్యను, ఆరోగ్యమును తమ ప్రతినిధుల ద్వారా కాపాడుకొను సమర్థత కలవారని ఆర్థమగును. అట్లు చేయనిచో, జనులకు తమ క్షేమలాభములు తెలిసికొనుటకు తగుయోగ్యతలే లేదని తేలును. అభ్యర్థులగువారు పత్రికలలో “మేము” “మేము” అని తమపేర్లను ప్రకటించుకొనుచున్నారు. ఒక్కొక భాగము (వార్డు) నకు ఎందరో అభ్యర్థులు నిలచుచున్నారు. కనుక అట్టివారిలో ఎవరినిఎన్నుకొనుట ఉపయోగకరమో వోటిచ్చువారు తెలిసికొనవలసియుండును. కావున అభ్యర్థులగువారు వోటు అడిగినప్పుడు వారిని కొన్నిప్రశ్నలు అడుగు అధికారము మనకు కలదు. (౧) మీరు పురపాలనము విషయమున ఏర్పరచుకొనిన ప్రోగ్రాము ఏది? (౨) అన్నిటికంటె ముఖ్యవిషయము ఆరోగ్యముకదా! అట్టి ఆరోగ్యము విషయమున మీరు మా ప్రతినిధులుగా ఏమిచేయదలచియున్నారు.? (౩) మీరుచేసికొనిన నిశ్చయములను క్రియారూపమునకు తెచ్చుటకై మీరు ఏమిచేసెదరు? ఏయుపాయముల ప్రయోగించెదరు? ఇట్టిప్రశ్నలకు సమత్తరములు వచ్చినమీదట నగరవాసులు ఎవరిని తమప్రతినిధిగా ఎన్నుకొనవలయునో నిశ్చయించుకొనగలరు. అంతే”

పైయంశములతో మేముకూ సంపూర్ణముగ నేకీభవించుచున్నాము. ఇప్పుడున్న శాసనము ప్రకారము విద్యావిషయమును పురపాలక సంఘమువారు తమవిధులలో నుంచుకొననేలేదు. అయినను ఆరోగ్యము మొదలగు తక్కినవిషయములు కలవు. ఎట్లైనను వోట్లిచ్చువారు, తాము ఎట్టివారి నెన్నుకొనుచున్నారో, వారి కార్యక్రమమేదో చక్కగా తెలిసికొని వోట్లియ్యవలయునని మా సూచన.

## ఇటువంటివాటిలో ముందు

మన ప్రభుత్వమువారు మనరాష్ట్రములో తయారుచేయబడుచున్న అగ్గిపుల్లలపై ౧౪౪ పెట్టెలు ౧ కి రూ ౨-౫-౦ లవంతున ఏప్రిలు ౧ నుండి పన్ను విధించిన సంగతి అందరికిని తెలిసినదే. దీనికి ఇండియా ప్రభుత్వముయొక్క ఆర్థికసభ్యుడు బ్రిటిషుయిండియాలో తయారుచేయబడు అగ్గిపెట్టెలపై పన్ను విధించుటకు తీర్మానించియుండుటయే మూలమను విషయము తెలిసినదే. బ్రిటిషుయిండియాలో పన్నును తప్పించుకొనుటకై అగ్గిపెట్టెల తయారుచేయువారు తమ పరిశ్రమాలయములను సంస్థానములలో స్థాపించుకొనవచ్చును కనుక అటువంటిపరిస్థితులు సంభవించకుండ జేయుటకై సంస్థానములందుకూడ ఈ పన్నును వసూలుచేయవలసినదని ఇండియా ప్రభుత్వమువారు సంస్థానములను ఒప్పించిరి. ఈ ఒడంబడిక జరిగెనోలేదో మొట్టమొదట మనరాష్ట్రము పన్నును అమలుపరచినది. ఇతర సంస్థానములు అనేకములు ఇప్పటికిని అమలుపరుచలేదు. మరి ఈపన్నును సూచించిన ప్రథమకారణమేమగు, ఇం

డియా ప్రభుత్వమువారుకూడ ఈ పన్నును అమలుపరచియుండలేదు. అగ్గిపెట్టెలపై పన్నువిధించుటకు అధికారమున్నట్లు శాసనము కాకదానిని వారు శాసనసభవారిచే ఆమోదించుటకై తంటాలుపడుచున్నారు. శాసనసభలో శాసనము అమలుపరుపబడుటకుముందు మొదటిచర్చ, రెండవచర్చ, సెలెక్టు కమిటీవిచారణ, మూడవచర్చ అని ఇన్నిరంగములు పూర్తికావలెను. ఇప్పుడు మొదటిరెండు మెట్లును దాటి శాసనము సెలెక్టు కమిటీ విచారణలోనుండి వెలువడినది. సెలెక్టు కమిటీవారి నివేదికను ఇండియా ప్రభుత్వపు ఆర్థికసభ్యుడు ఏప్రిలు ౧౪ వ తేదినాడు శాసనసభవారి విచారణకై సమర్పించెను.

సెలెక్టు కమిటీవారు పన్నులలో అనేకములైన మార్పులను గావించినారు. అగ్గిపెట్టెలమీద పన్నువిధించుటకు శాసనమెంతటి విచారణలోనున్నదని బ్రిటిషుయిండియాలో అగ్గిపెట్టెల కార్ఖానాలకు తెలియగానే అనేకములైన కార్ఖానాలు మూయబడెను. “వెస్టరన్ ఇండియా అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ” వారు పన్నువలన నష్టమేమనియు కార్ఖానా మూసివేసి పన్ను వేయుటకేయని ఆగ్రహము చెప్పుటకు కొందరియు ఒకటిరెండు వ్యాసముల ప్రకటించినను — ఈ కార్ఖానావారును అగ్గిపెట్టెల పరిశ్రమలను నిర్వహించు ఇతరకార్ఖానాలయజమానులును సెలెక్టుకమిటీయెదుటికి పోయి తమ అభిప్రాయములన్నిటిని చెప్పినారు. దానిపైననే సెలెక్టుకమిటీ మార్పులు చేసినది. ౧౪౪ పెట్టెలకు రూ ౨-౪-౦ వంతున పన్నువిధించవలయునను లెక్కన అయినచో చిన్నపెట్టెలు అమ్మకము చాలతక్కువగును అని చిన్నపెట్టెల పారిశ్రామికులు సెలెక్టు కమిటీ వారికి నచ్చచెప్ప గలిగిరి. అందువలన చిన్నపెట్టెలమీద పన్ను వేసినను వాటిఅమ్మకము తగ్గకుండునట్లు చేయుటకై ఆలోచించి సెలెక్టుకమిటీవారు పెట్టె ౧౪౪౦ అగ్గిపుల్లలుగలపెట్టెలపై ౧౪౪ కి ఒకరూపాయవంతున పన్ను విధించవలెను. ఈలెక్కనే ఇదేవిధముగా ౬౦ పుల్లలపెట్టెను దానికితగిన రేటు ప్రకారమును ౯౦ పుల్లలపెట్టెను దానికి తగినరేటు ప్రకారమును పన్ను విధింపు తీర్మానించిరి. మరియొక విధము స్వాతంత్ర్యపెట్టెలకు పన్నును గవర్నరు జనరల్‌గారు వారి ప్రత్యేకములోనేరి నిర్ణయించవలయునని తీర్మానింపబడెను. టారిఫ్‌బోర్డువారి సూచనను సెలెక్టు కమిటీవారంగీకరించి చిన్నగృహపరిశ్రమల ద్వారా తయారుచేయు అగ్గిపెట్టెలపై ఈ క్రొత్తపన్ను విధింపరాదని యంగీకరించిరి.

ఈప్రకారముగా బ్రిటిషుయిండియాలో అగ్గిపెట్టెల పరిశ్రమదారులు తమపరిశ్రమ నశసించకుండ ఉండుటకు యత్నముచేసి సాధించినారు. ఇండియా ప్రభుత్వమువారును కొన్ని క్రమదారుల సూచనలను ఒప్పుకొన్నట్లేయున్నది. దీనికి నిదర్శనమేమంటారా? ఆర్థికసభ్యుడు ఆయువ్యయపత్రములో ఇప్పుడేర్పడబోవు లోపమునే విధముగ భర్తీ చేయవలెనాయని ఆలోచించుచున్నాడు. అసలువిషయమేమనగా బెంగాలులో జనపనార పరిశ్రమకు ప్రకృతి యనుకూలమగుటచే ఆరాష్ట్రము ఇండియాకంతటికిని ఒకటే జనుపనార రాష్ట్రమైనది. అపరిశ్రమవిషయమున బెంగాలురాష్ట్రమునకు గుత్తాఅన్నమాటే. అయితే ఈపరిశ్రమపై పన్నువసూలుచేసి అవచ్చిన ఆదాయమును ఇండియాప్రభుత్వమువారు గ్రహించుచున్నారు. అంతమాత్రమేమైన చిక్కులేదు, ఇండియా ప్రభుత్వమువారు తమ ఆదాయమునుండి ఇతరరాష్ట్రములకు సహాయము చేయుచున్నారు. ఇది బెంగాలుకు కడుపుమంట. మారాష్ట్రములోని పరిశ్రమవలన వచ్చిన ఆదాయము మాకే ఎందుకు ఉంచరాదు! దానినుండి ఇతరరాష్ట్రములకు సహాయమెందుకు చేయవలెను అని బెంగాలువారి క్రోధము. బొంబాయి శాసనసభలోను భారత శాసనసభలోను ఆదాయవ్యయ పత్రములపైగూర్చి చర్చలుజరుగుచున్నప్పుడు — అనగా, కొన్నాళ్ళక్రిందట — బొంబాయి రాష్ట్రమునకును బెంగాలు రాష్ట్రమునకును తీవ్రమగు వాదోపవాదములు పరస్పరాధిక్షేపములు వారములు జరిగెను ఇదంతయునెందుకు మీ బెంగాలుకు యిండియా ప్రభుత్వమునుండి సహాయము నిప్పించెదను అని యీసమయమున ఆర్థికసభ్యుడు అగ్గిపెట్టెలపై పన్నువిధింపు యోచనయొకటి మ. ఈపన్నువలన వచ్చినఆదాయమును బెంగాలురాష్ట్రమునకిచ్చునట్లు ఆర్థికసభ్యుడనుకొనెను. కాని యిప్పుడు సెలెక్టుకమిటీవారి తీర్మానప్రకారమైనను అగ్గిపెట్టెల అమ్మకము తగ్గుటచే ప్రభుత్వము వారనుకొన్న దానికంటె ౪౦ లక్షల రూపాయలవరకు పన్నులో లోటుకల్పించునది. అగ్గిపెట్టెల పరిశ్రమల యజమానులు మజావుచేయగల్గినారు. ప్రభుత్వమువారు పరిశ్రమలయజమానులు చెప్పినదాని నంగీకరించియుండుటచో ఇప్పుడు వచ్చులోటు నేవిధముగా పరిపూర్తిచేసి, ఏవిధముగా బెంగాలురాష్ట్రముకిచ్చెదనన్న సహాయమును యిచ్చుట అనువిషయము నాలోచించుటకు అవసరమేలేదు.

ఫలితాంశమేమనగా బ్రిటిషుయిండియాలో అగ్గిపెట్టెలపై పన్ను ఇంతవరకు వసూలుచేయబడకపూర్వమే మన ప్రభుత్వమువారు మొత్తొందరపడి ఆమోదించినట్లు దీనికి కారణము ప్రభుత్వమువారు వివరింపవలసియున్నది. బ్రిటిషుఇండియా ప్రభుత్వముచేత కోరబడినచో పన్నువిధించు సంస్థానములు బ్రిటిషుఇండియా ప్రభుత్వము పన్నును నిర్ధారణచేసి అమలు పరుచకముందే అమలుపరచుట ఎందుకు?

—

## గ్రంథ పత్రికా విమర్శ

## ఉచ్ఛల విషాదము

[శేషాద్రి రమణకవులు]

ఇదియొక కాశ్మీరదేశ చరిత్రమునకు సంబంధించిన నాటకము. గ్రంథకర్త సురవరము ప్రతాపరెడ్డిగారు. వీరి స్వతంత్ర రచనములు గోలకొండ పత్రికా పాఠకులు పలుమారు చూచినదే. ఈ గ్రంథమగు ఉచ్ఛలవిషాదము సర్వవిధముల హృదయరంజకముగానున్నది. కృతి బాహ్యాంతరంగా కృతులలోఁ గూడ మనోజ్ఞము. ఆంధ్ర భాషాసతి రూపకభూషణము ప్రసాదించిన గ్రంథకర్త ప్రశంసనీయుఁడు.

ఉచ్ఛలుఁడనురాజు పన్నెండవ శతాబ్దమునఁ గాశ్మీరదేశమును బరిపాలించుచుండెను. ఇతఁడు రాజ్యమునకువచ్చినది మొదలు తన యుద్యోగులయెడ మిగులఁగఠినముగ వర్తించెను. లంచగొండితనము వ్యభిచారము, అసత్యవర్తనముగల తన ప్రభుత్వోద్యోగులను విడఁదు శిక్షించెను. ప్రజలకొకకు తెలియుటకును నితరోద్యోగులు జాగరూకతగ నుండుటకును శిక్షలు బహిరంగముగ అతిమాత్రముగ నొసంగెను. పరాభవ సంతప్తులగు నుద్యోగులందఱు గూటగావించి రాజసోదరుఁడును రాజప్రతినిధియునగు సుస్సలుని బురికొల్పి ఉచ్ఛలుని పైకిఁ బ్రేరేపిరి. రాజాజ్ఞచే గర్గచంద్రుఁడు సుస్సలుని జయించెను. ఉచ్ఛలుఁడు తమ్ముని గనికరించి యొప్పటివలెఁ బ్రతినిధిగనే దూరప్రదేశమున నుంచెను.

దుష్టద్యమములగు నుద్యోగులు రాజకార్య పరిష్కారమునకువచ్చినటుల నటించి ఉచ్ఛలుని సంహరించిరి. చెంతనున్న పరిచారకులైన యేకాంగవీరుల దోషమునందుఁ బాల్గొనెను. కవచకుఁడను భటుఁడొకఁడు కొంతవరకెదిరించి కూలిరక్త ముఖమునందు అంతర్హితుఁడయ్యెను.

రాజపత్నియు నమాత్యకవులునగు బిజ్జల సహగమనము గావించెను. భ్రాతృహత్యవిని సుస్సలుఁడు పరివారసహితుఁడైవచ్చి హంతకులఁ జెండాడి రాజ్యము గైకొనుటతోఁ గథ ముగిసినది. స్వల్పమగుచున్నను గథాంశము పెంచి గ్రంథకర్త సతీసహగమనము గావించెను. సుస్సలుఁడు తొలుత భ్రాతృభక్తికలవాఁడై తిలకునిబోధచే భ్రాతృద్రోహిగమారుటయుఁ బిదపఁ బశ్చాత్తాప తప్తుఁడగుటయు నాటకమునకు వన్నెబెట్టుచున్నవి. ఉచ్ఛలుఁడు క్రూరుఁడుగాఁడు. అంతకుముందున్న యుద్యోగుల లోపములు సంస్కరింపవలసియుండెఁ జన్న యుద్యోగుల శిక్షించుటయు నతిమాత్రముగ నుండుటయు ఘోరవ్యాపృతికి గారణమైనది. మొత్తముమీఁద ఉచ్ఛలుఁడు గావించిన ఘోరకార్యము రాష్ట్రమునకు హాని గావించుటయు, శాసనవిరోధము కార్యనిరోధము గావించుట యింతియు గాదు. సభల నిరోధించి ప్రజల మాటలుగను కత్తులను ప్రయోగింప నిషేధించి కఠినదండనలను జేసినాఁడు. ఇదియే క్రొత్తవాఁడు. భోగపేనుఁడు, అరాజకము జేయుటకుఁ గారణమైనది! స్వల్పలోపములున్నను ఉచ్ఛలుఁడు సజ్జనుఁడు. రాజ్యసంస్కరణమె యతని యాదర్శము. ఔచిత్యమునసే మెలఁగుచు రాజ్యపాలనము నెఱపుచుండెను. పౌరులకు టముఁ దుష్టనిగ్రహమె ప్రధానాదర్శము. ఇట్టిరాజును గోల్పోవుట కాశ్మీరదేశమునకేగాదు భరతవర్షమునకు సైతము దురదృష్టమనవచ్చును. అధర్మాత్మ మంత్రివను న్యాయమునకోరువారు నమ్మఁ జాలకయున్నది. అది సాటి ఉదారశీలుఁడగు ఉచ్ఛలుఁడు ప్రకృతిజనులలో బయలుపడలేక గమనింపనందునవనే ఘోర వ్యాపృత్యులకు గురియయ్యెను.

ఈ నాటకమునఁ దొలుత కాశ్మీరదేశ పటముసంగఁబడినది. నాటకములలోనిది క్రొత్తపద్ధతి. సమయోచితముగ మేలవు కాశ్మీర ప్రాంతమునఁగల యొక శైలమని నిరూపింపఁ బడినది. అవసరములగుతావుల రాజతరంగిణిలోని కథసాటకోనుకూలముగ మార్పఁబడినది. ఎన్నివిధములఁ జూచినను నాటకము హృదయరంజకముగ నున్నదనుటకు సందేహము లేదు.

నాటకము నిర్దుష్టమగు గ్రాంథిక శైలిలో వ్రాయఁబడినది. ఉచ్ఛలుఁడు గావించిన దివ్యోపదేశముల కన్నంటికి సారమనందగు క్రిందిపద్యమె కవితాపాటవమునకు దృష్టాంతము.

సీ॥ భువనము పాపలిచ్చి గాలికిఁదలయూచి
మరువాఁడుబాడుసే మల్లెపూవు
శీకటిని బరిమళించి కోర్కెల్లయూ
క్షణమె వశించునే చంచలంబు
కెంపుబూయలవింపు సొంపులనలరాని
వాడిపోవుచుఁగదే పల్లవంబు
సప్తవర్ణములదేజంబుతో వెలిగిల్లి
తలఁగునంతటనె యింద్రాయుధంబు
ఇహము శాశ్వతమైయుండదేరికైన
మంచికష్టములన్నియు మడియుఁద్వరగఁ

బాపు బ్రదుకులు వర్తిరుచుఁ ఒక్కగతిని
నానవిధాలుచింతింపఁ దగదు తగదు

చక్కని కాగితములపై సుందరముగ ముద్రింపఁబడిన ఈ నాటకము గోలకొండ పత్రికా కార్యస్థానమున రు ౦—౧—౦ లకు లభించును. ఆంధ్రసోదరులు పఠించి గ్రంథకర్త నాదరింతురుగాక.

## స్థానిక వార్తలు

## ధార్ ప్రభువుగారియెడ మ. ఘ. వ. నిజాంగారి 'మర్యాద'

### బాజీరావు యస్టేటును కోర్టుఆఫ్ వార్డ్సునుండి విడిపించుట

మ. ఘ. వ. ప్రభువుగారు బాజీరావు యస్టేటును కోర్టు ఆఫ్ వార్డ్సునుండి బాజీరావు తర్వాత వారసుఁడగు ఆనందరావునకు అప్పగించవలసినట్లు ఫర్మాను నిచ్చిరి. ఈ ఫర్మాను గల జరీదాలో యస్టేటు కోర్టుఆఫ్ వార్డ్సుక్రిందికి వచ్చినది మొదలుకొని వారిచరిత్ర విపరించబడియున్నది.

౧౩౨౫ వ ఫ॥ లో బాజీరావు మరణించిన పిమ్మట అతని వారసుఁడగు ఆనందరావు మైనరు అయియుండుటవలన యస్టేటు కోర్టు ఆఫ్ వార్డ్సు వారివశము చేసికొనబడెను. యస్టేటులో కొంత భాగము బ్రిటిషు యిండియాలోను కొంత మ. ఘ. వ. నిజాంరాష్ట్రములోనునున్నది. మొదటి రకములో మొత్తము సంవత్సరాదాయము బరారులో రూ ౬౦,౦౦౦ లును, నాసిక్ అహమ్మదునగరులలో రూ ౧౫,౦౦౦ లును గలవు. రెండవరకములో ఔరంగాబాదు జిల్లాలోదేశముఖు హక్కులు, ఆస్తిపట్టి—వీటివలన రూ ౩౦,౦౦౦లును సంవత్సరాదాయము వచ్చుచుండును. రూ ౨౫,౦౦౦ల వెలగల హైదరాబాదు ఆస్తులును ఈ రెండవదానిలో చేరినవే.

బాజీరావు బంధువులలో నొకరగు దత్తాజీరావు ఆనందరావు బాజీరావుకొడుకు గావందున అతని తర్వాత వారసు డాజాలఁడని యాక్షేపించుటచే ఆ విషయమై పెద్దవ్యవహారము నడువగా తుదకు హైదరాబాదు రాష్ట్రములోనుండు ఆస్తిభాగము ఆనందరావు పేరట ఖాయముచేయబడెను. అయితే బ్రిటిషుయిండియాలోనుండు ఆస్తివిషయమై వివాదము పరిష్కృతము గా తెగలేదు. వకీళ్లు మైనరు ఆనందరావు క్షేమమునకై దత్తాజీరావుతో రాజీఏర్పరచుకొనుట మంచిదని తలచిరి. దత్తాజీరావు అందుకు రూ ౨,౦౦,౦౦౦ ల నడిగెను; అంత మొత్తము లభించనందున వ్యవహారము నడువవలసివచ్చెను. ఇట్టుండగా ఘనతవహించిన ధార్ సంస్థానమహారాజాగారు ఆనందరావునకు తమకుమార్తెనిచ్చి దత్తాజీరావు రాజీకై కోరిన మొత్తమును వడ్డీలేకుండా తాము చెల్లించెదమనిరి. అంతేగాక పెండ్లి ఖర్చులకై రూ ౨,౫౦,౦౦౦ లనిచ్చెదమనిరి. ఒకవేళ ఆనందరావు యస్టేటు కోర్టుఆఫ్ వార్డ్సు వశమైనను లేక ప్రభుత్వము వారిక్రిందికి వచ్చినను ధారు మహారాజాగారు వడ్డీలేని అప్పుగానిచ్చుచున్న రెండు లక్షల రూపాయలు మహారాజాగారికి చెల్లింపబడునట్లు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారితో ఒడంబడిక జేసికొనబడెను. ఆనందరావు యస్టేటును ధార్ సంస్థానపు దివానుగారు గౌరవకార్య నిర్వాహకులుగా నియమింపబడిరి. అంతట యస్టేటు కోర్టు ఆఫ్ వార్డ్సు వారిక్రిందికి వచ్చెను. కోర్టుఆఫ్ వార్డ్సు వారికి ప్రతి సంవత్సరము లెక్కలను నివేదించుచుండవలయునను షరతుపై గౌరవకార్య నిర్వాహకునికి యస్టేటులో పై పెత్తనము చేయు అధికారము నీయబడెను. ఈ యేర్పాటును ధార్ దర్బారువారు బాధ్యతవహించిరి: ఈ రాజీ పరిష్కారమునకు మ. ఘ. వ. ప్రభువుగారి అంగీకారము పొందబడెను. తర్వాత ఆనందరావునకు ధార్ మహారాజా కుమార్తెతో పెండ్లి జరిగెను. ఆనందరావు అజ్మీరులో మేయోకాలేజిలో చదువుచుండెను.

యస్టేటును కోర్టుఆఫ్ వార్డ్సునుండి విడిపించవలెనను అంశము ౧౩౩౪ ఫసలీలో కోర్టుఆఫ్ వార్డ్సు కమిటీయొక్క విచారణకు వచ్చెను. మైనరుయొక్క విద్యాపూర్తి కాలేదు గనుకను ధార్ మహారాజాగారి యప్పు తీర్చబడలేదు గనుకను యస్టేటును కోర్టుఆఫ్ వార్డ్సువారి క్రిందనే యుంచవలసినదని అప్పటికి తీర్మానింపబడెను. ఈలోగా కోర్టుఆఫ్ వార్డ్సువారు ఆ యప్పును సాధ్యమైనంత త్వరలో తీర్చివేయవలెననియు తీర్మానింపబడెను. మరుసటి సంవత్సరము మాఁడ ఈ ప్రశ్నయే విచారణకురాగా గౌరవకార్యనిర్వాహకుఁడు ప్రతిసంవత్సరము చూపవలసిన లెక్కలను సరిగా బంపుచుండలేదని సూచింపబడెను. అందుమీఁదట ఆనందరావుయొక్క అభిప్రాయము నేకనుగొనుటకు నిశ్చయించబడెను.

ధార్ దర్బారువారు ఆనందరావు తీర్చవలసిన బాకీలో ఒక లక్షరూపాయలు మాఫీ నొసగిరనియు, మఱియు రూ ౫౬,౦౦౦లు అరణముక్రింద తోసివేయబడెననియు ధార్ దివానుగారు మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమునకు ౧౩౪౦ ఫ॥ లో నివేదించిరి. కాబట్టి యస్టేటునుండి రూ ౪౪,౦౦౦ లు మాత్రమే అప్పుతీర్చవలసి యుండెను. ఆనందరావు హైదరాబాదును వచ్చినాఁడు ౧౩౪౦ ఫ॥ లెక్కలు క్రమముగా అప్పగింపబడినవి.

౧౩౩౪ ఫ॥ లో అమలుకువచ్చి కోర్టుఆఫ్ వార్డ్సునిబంధనల ప్రకారము గౌరవకార్యనిర్వాహకుల క్రిందనుండు యస్టేటులు కోర్టుఆఫ్ వార్డ్సుకు రూపాయికి ౬ పైసలు మొదలు ౧ అణావరకు ఫీజు చెల్లింపవలసియున్నది. ఈ లెక్కప్రకారము చూచినచో ౧౩౨౫ ఫ. లో గౌరవకార్యనిర్వాహకుని వశముచేయబడిన ప్రస్తుతపు యస్టేటు రూపాయకు అణాలెక్కన అయినచో రూ ౧౫,౦౦౦లును ౬ పైసల లెక్కన అయినచో రూ ౭,౫౦౦ లను ఫీజునియ్యవలసియున్నది. కాని ఆనందరావు ఫీజును తోసివేయవలసినదిగ ప్రార్థించినాఁడు. యస్టేటు విశేషముగా ధార్ సంస్థానపు దివానుగారి విచారణలోనుండి కోర్టుఆఫ్ వార్డ్సువారు దానికై ఎక్కువగా పాటుపడియుండని కారణముచే ధార్ మహారాజాగారియెడ మర్యాదచిహ్నముగా ఫీజువసూలు చేయవలదని మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ఫర్మానుననుసరించి కోర్టుఆఫ్ వార్డ్సువారు ఫీజు వసూలు చేయలేదు. ఆనందరావునకు ఇప్పుడు ౨౫ ఏండ్ల వయస్సు. ధార్ దర్బారు తీయవలసిన మొత్తము చాలావరకు చెల్లించివేయబడినది. దర్బారువారు ఆనందరావునకు మొదటితరగతి మేజస్టేటు అధికారమిచ్చినారు. కాబట్టి కోర్టు ఆఫ్ వార్డ్సు నిబంధనలలో సెక్షను ౩౭ ననుసరించి యస్టేటు విడుదలకై ఆజ్ఞచేయబడినది.

బులెటిన్

### సికిందరాబాదు ఆంధ్రబలిజనాయుడు సంఘము

ఈసభయొక్క మహాజన సభాసమావేశము చైత్రబహుళ నవమి ఆదివారం 8-4-34 సాయంత్రము 6-30 నిమిషములకు మ॥ రా॥ మంచికల్లె కృష్ణారావుగారి మందిరమున జరుగునని సభ్యులకు ప్రకటనమూలకముగా తెలుపబడెను. సభ్యులలో వలుబడిమంది ప్రకటనలో చెప్పఁబడిన సమయమునకు వచ్చిరి తుదకు నాటిసాయంత్రము అసభ్యులలో పదమున్నూరే అరుదెంచిరి. కొన్నాతురపడువారై తొందరగా సభముగింపఁగోరువారు కొందరు అనుకున్న సంఖ్యకు సభ్యులంత తక్కువగానుండుటచే సభ జరుపుటనుచితమని పదినైదు దివసములు రెండవసభ సమావేశమునకై గడువొసంగకోరిరి. ఇట్టు సభ్యులసంఖ్య లోపమగుటచే సభ నాపుచేయుట కూడదనియు ప్రస్తుతమునుండిన సభ్యులతో తాత్కాలికముగా కార్యక్రమము జరుపుటుచితమనియు నిర్ణయించిరి

ఈ దిగువ నుదహరించిన యెన్నికను తాత్కాలికముగా నిర్ధారణజేసిరి

1 మ॥ పంతం అంజనేయులునాయుడు గౌరవకార్యదర్శి
2 „ మంచికల్లె కృష్ణారావు „ సహాయ డిటో
3 „ నాదుల అప్పలస్వామి „ కోశాధిపతి

కార్యనిర్వాహకులు

1 మ॥ తోటకూర వెంకట నారాయణ నాయుడు
2 „ పొన్నా రు శోభనాద్రి „
3 „ జట్టు రామక్రిష్ణయ్య „
4 „ పోడగం వెంకటరావు „
5 „ శ్రీరంగం వీరాస్వామి
6 „ పోడగం శేషాచలం

రెండవసభా సమావేశమున ముప్పదిగాని ముప్పదికిపై గాని సభ్యులు సమావేశించినచో వలయుపెద్దల ఎన్నికలు జరుపబడును. ముప్పదికి తక్కువ సభ్యులువచ్చినచో యిప్పుడు నిర్ణయించిన యెన్నికలె స్థిరమై వారివారికి విధించినకార్యములు సక్రమముగా సభ్యులు జరుపగలరు

పనులసంఘమునకై వలయుఖర్చులకై యీవచ్చినపది ముప్పదుసభ్యులు నలువది రెండురూప్యములఁ జిరాకదూపముగా నొసంగుటకై చేవ్రాలొసంగిసమ్మతించిరి

సంఘస్థాపనమునకు గల ముఖ్యకారణములు—

1. బలిజేలనబడు నాయుడు నొక్కకట్టుదిట్టమునకు బద్ధులై ఐకమత్య మవలంబించిరి.

2. సంఘమునకు వచ్చినరాబడి, యీసంఘములోచేరిన అనాథబాలికా బాలుర పోషణముచేయుటకు, బీదలగు విధవస్త్రీజనోద్ధారకమునకు వెచ్చించుమయోగాక అన్యజాతీయులబీదలనాదరించుటకై యీసభాసంఘము సేవచేయుగలదు.

3 ఆంధ్రరాజ బలిజనాయుడు సంఘమువారు మాతృభాషాభివృద్ధికొరకై గ్రంథపఠనాలయము స్థాపించబడును

ఇత్యాదిగాగల సద్వినియోగమార్గముల యీసభాసంఘము సేకరించినద్రవ్యము వెచ్చించి, అయినమట్టుకు బీదల నుద్ధరించగలము

ఇట్లు
తోట వెంకటనారాయణ
సహాయకార్యదర్శి

[illegible]

రామచంద్రనాయకుగారి విరామములు

[illegible]

సంగతిలయాటపడినది

[illegible]

[illegible]

సికర్త్యులు కాలము కాలుట

[illegible]

# దర్శానశ్వేశ్వరచయనులు దొంగముల్కీ సర్టిఫికేటు

[illegible]

[illegible]

[illegible]

ఎం. బి. బి. ఎస్ పరీక్ష ఫలితములు

[illegible]

| | | | |
|---|---|---|---|
| [illegible] | | | [illegible] |
| [illegible] | ,, | ,, | [illegible] ,, |
| [illegible] | ,, | ,, | [illegible] ,, |
| [illegible] | | ,, | [illegible] ,, |

[illegible]

[illegible]

# సంస్థానరక్షణ శాసనమునకు గంపెడు దాఖలు

## స్టేటు కౌన్సిలువారి ఆమోదము

[illegible]

14.4.34

[illegible]

[illegible]

[illegible]

(అసంపూర్ణము)

## బిహారుపునర్నిర్మాణము

[illegible]

## సంస్థానవార్తలు

### లవణప్రసాదు అరెస్టగుట

[illegible]

### భావనగరు

[illegible]

### గ్వాలియరు ఆరోగ్యశాఖకు ఎక్కువసంబారి

[illegible]

## ధోలూరులో సంస్థానాధిపతులసభ

ఫెడరేషనునుగూర్చి చర్చగాబోలు!

[illegible]

## దేవాన్ మహారాజుగారు తపస్సును ప్రస్తుతము తగ్గించుట

[illegible]

## రఘాబువా సంస్థానములో జులుము

రఘాబువా సంస్థానమునుగూర్చి [illegible] పత్రికలో [illegible] విషయములు గలవు.

"రాణాపూరులోను ఇతర స్థలములలోను బనియాలు తమ యిండ్లను విడచి పోవుచున్నారు, రుత్లాం మొదలగు దూరగ్రామములకు పోవుచున్నారు. ప్రభువుగారు స్వయముగా ప్రజలను మంచిపరిపాలన సనదు రఘాబువాసంస్థానములో గడబిడలేదని నిరూపించుటకై రాజకీయాధికారులకు సమర్పించవలసిన (స్థాపూర్తిమున్నగు) సంతకములు చేయవలసినదని నిర్బంధించుచున్నారు. పరిపాలనాయంత్రమంతయు (అధికారులు, నౌకర్లు) రేయింబవళ్లు పనిచేయుచు దరిద్రులును అజ్ఞానులునగు భిల్లువ్యవసాయదారులను అప్రతిముపై సంతకముచేయుటకు నిర్బంధించుచున్నది. సారాయి కంట్రాక్టరు ఖర్చుతో వారిని ఫకీర్మపిలేని మద్యము త్రాగించిన పిమ్మట ఘనతవహించిన మహారాజాగారు వారినుండి నిశానీలను తీసికొనుచున్నారు.

"బలవంతపు బేగారికై భిల్లులును ఇతరులును వినియోగింపబడు చున్నారు. రాణాపూరులో కుమహార్ ఫకీర్ చందు చాలాజబ్బుగానున్నను అతనిని ధోలియావాడలో ఘనతవహించిన మహారాజుగారి శిబిరమునకు నీరుతెమ్మని నిర్బంధించిరని మాకు తెలుపబడినది. రెండురోజులు నిర్బంధమువలన కష్టపడుటచే అతడు మరణించెను.

"ఇప్పుడు అవసానదివద్ద బేగారికై నిర్బంధింపబడిన నన్నూ అనువ్రంగి మరణించెనని మాకు తెలియుచున్నది ఇప్పుడతని భార్యయు ఒకశిశువున్న ఉన్నారు. వారిపుడు యాచింపనైన యాచించుకోనవలెను, లేక అన్నములేక మాడనైన మాడవలెను......బానిసలు చెమటకార్చి పనిచేయవలెను. అందువలన ఒకరిద్దరు తమ అదృష్టప్రాయులగు యజమానుల ఆనందముకొఱకును సుఖము కొఱకును చచ్చినను ఒక లెక్కలోనిది కాదు.

"ఏజన్సీ అధికారులు మానవులేయని దయదలచియైన [illegible] కల్పించుకొనగలరా!

"నందాతెలి అనునతని యిల్లును వరాస్తియు మహారాజాగారి ఆజ్ఞలననుసరించి దోచుకొనబడినవి. అతడు తనకష్టములను మధ్యయిండియాలోను మాళవములోను దక్షిణసంస్థానములలో ఇందూరులో పొలిటికల్ (రాజకీయ) ఏజంటుకు మొఱపెట్టుకొనెను. అతనియిల్లులేక తిరుగుచున్నాడు. అతనిప్పుడు చాలాజబ్బుపడియున్నాడని మాకిప్పుడు తెలియుచున్నది. పొలిటికల్ ఏజంటుగారు మహారాజాగారిని నందాతెలినుండి హైకొన్న ఆస్తి అతనికిచ్చి వేయవలెసినదని అడిగిరని తెలుపబడెను. కొందరు అతనివద్దకుపోయి రఘాబువాకు పరిష్కారమునకై తిరిగిరమ్మనిరి. మహారాజాగారు తనమాట శాసనముగా సర్వాధికారముతో రాజ్యమేలు సంస్థానమునకు అతడుతిరిగి పోవుటకు భయపడుటయు విచిత్రముకాదు. అతనిని యిప్పుడతని బంధువులు అతనిపల్లెకు తీసికొనిపోయినారు.

"ఏజన్సీ అధికారులు సమయము దాటకముందే ఈనాశ్యముల నాపివేయుటకు యత్నించెదరా!

### గోండాలు రాజావారి నవీనవృత్తుల నేర్పు

### పాఠశాలలు

గోండాలు సంస్థాన ప్రభువును ప్రభుత్వాధికారులును గోండాలు ప్రభువగు మహారాజాసాహెబ్ సర్ భగవత్సింగ్ మహారాజు పరిపాలనయొక్క సువర్ణోత్సవము (గోల్డన్ జూబిలీ) జరుపుటకై ౧౦ లక్షల రూపాయలను వసూలుచేయుటకు తీర్మానించినారు. ఇందులో ఎక్కువ భాగమును కథియవాడు కంతయు ఉపయోగించునట్లు సివిలు యింజనీరింగు, మెకానికల్ యింజనీరింగు, యలెక్ట్రికల్ యింజనీరింగు టెక్స్టైలు యింజనీరింగు మొదలగు సాంకేతిక విద్యలను నేర్పుటకై కళాశాల నొకదానిని కట్టించుటకు వినియోగించెదరు. ఇందులో కథియవారు రాష్ట్రముయొక్క అవసరములకు తగిన విధముగ కంచరపని, వ్రడంగపని, మొదలగు ఇతరపనులు నేర్పుటకు ఏర్పాటుచేయబడును. ఈ కళాశాల బరోడాలో గైక్వాడు ప్రభువుగారు ఏర్పరచినటువంటి పోలి యుండును. ఇండియాలో ఇప్పుడు సాహిత్యవిద్య చాలాప్రబలి అత్యవసరమైన వృత్తి విద్యల నేర్పుట కేర్పాట్లు లేవనువిషయము నాలోచించి యిట్లు తీర్మానింప బడినది. రూ ౬౫౦౦౦ లు ఖర్చుపెట్టి మహారాజాగారి విగ్రహములను రెంటిని చలువరాతితో చేయించి రెండు భిన్నస్థలములలో జ్ఞాపకార్థమై స్థాపించుటకునున్నిశ్చయింపబడెను.

### జాన్ఛకోవర్తి కి 'ఓజస్వి రాజన్య' బిరుదము

ఇదివరకు ఛాన్ఛక్రవర్తి గారికి ఒకబిరుదము నిచ్చుటకై నేపాళరాజ్యము నుండికొందరు ప్రతినిధులు లండనుకు బోవుచున్నారని తెలుపబడియుండెను. ఈ బిరుదము "ఓజస్వి రాజన్య" అనునది. గొప్ప తేజస్సుగల రాజశ్రేష్ఠుడు అని దీనికి అర్థము విదేశీయ చక్రవర్తులలో నేపాళప్రభువునుండి ఈబిరుదము పొందుటకు జార్జిచక్రవర్తియే మొదటివారు. ఈబిరుదమునిచ్చుటకై లండనుకుపోవు ప్రతినిధులకు నాయకుడు నేపాళమహారాజుగారి పెద్దకుమారుడగు కమాండింగ్ జనరల్ షంషేరుజంగ్ బహదరు గారు. ఈప్రతినిధులు లండనులో ప్రభుత్వప్రతినిధులగా శాశ్వతముగా ఒకరాయబారకార్యాలయమును స్థాపించెదరు. అక్కడ జనరల్ షంషేరుజంగ్ బహదర్ గారు మొదటిమంత్రిగా నుందురు. ఈకాలమున నాగరిక రాజ్యములన్నియు పరరాజ్యముల రాయబారులను నియమించియున్నవి. ఒకరాజ్యము మరియొకరాజ్యముతో సన్నిహితము కలిగియున్నప్పుడు రాయబారకార్యాలయముల ద్వారా ఉత్తరప్రత్యుత్తరములు జరుగును. నేపాళరాజ్యమునకు బ్రిటిషువారితో ఇదివరకట్టిసంబంధము లేకుండెను.

ఈ ప్రతినిధులు ఏప్రెలు ౫ వ తేది నేపాళమునుండి వచ్చి హౌరా (కలకత్తా) స్టేషనులో దిగిరి. బెంగాలు ప్రభుత్వమువారు వారికచట గొప్ప సత్కారము చేసిరి. వీరు మే ౧౨ వ తేదికి లండను చేరవచ్చును.

ధ్రంగ్రధ్ర సంస్థానమువారు లక్షల కొలది ద్రవ్యము ఖర్చుచేసి స్థాపించిన శ్రీశక్తి అల్కలీ వర్క్సు అను యంత్రాలయమును మరలగా పనిచేయించుటకై యత్నములు జరుగుచున్నవి. అల్కలీ పరిశ్రమ స్వదేశీయమైనదనియు, అన్వాంతములందున్న ఆ పరిశ్రమ సంబంధములగు గొప్పయంత్రాలయములలో ఇది ఒకటి యనియు జనులలో ప్రసిద్ధి.

## బరోడా వార్తలు

### ఓఖా రేవు తగాదా

ఓఖా రేవుతను బరోడారాజ్యమందు ఒక సముద్రపు రేవుగలదు. దీనివిషయమున ఇండియా ప్రభుత్వమువారితో బరోడా ప్రభుత్వమునకు కొంతవివాదము గలదు. దానిని పరిష్కరించుకొనుటకై దివానుఅమాత్యసర్ వి. టి. కృష్ణమాచారిగారు సిమ్లాకు పోవుచున్నారు. వీ పోయినప్పుడే బరోడా వసీయ్సదర్ బజారు సమస్యనుగూడ చర్చించెదరు.

### స్ఫోటకము, ఇన్ఫ్లుయెంజా

బరోడాజిల్లాలో నాల్గు తాలూకాల సంబంధమైన కొలలో ఇన్ఫ్లుయెంజా వ్యాపించుచున్నది. మెహసాన జిల్లాలో [illegible] బలముగా నున్నది. [illegible] తాలూకాలో అక్కడక్కడ స్ఫోటకము కలదు.

### "జాతీయ సారము"

బరోడాలో జాతీయమహాసభవారు ఘోషమహాలయము స్థాపించుటకై "జాతీయ వారము" అని ఒక వారము రోజులు ఉత్సవము జరిగెను. ఖద్దరు ఎక్కువమొత్తమున విక్రయించబడుచున్నది ప్రజామండలనాయకులు ఒరోడాతాలూకాలో సంచారముచేయుచుండిరి. సంఖేడ తాలూకా ప్రజామండలమునకు రూ ౧౫౦౦లు సమర్పించినది.

కోవాసరిజిల్లా మేజిస్ట్రేటు ఘోషగురుప్రపన్ని అజిత్ఖాలో హత్యచేయబడిన అజాపించినాడు. హత్యచేయువాని వివరములను గోడ రిపేరు తెల్పిన వారికి రూ ౫౦ లు బహుమతినిచ్చుటకు ను ప్రకటించబడినది.

### కొడినారు రైతుల అందోళన ఫలించుట

కొడినారు రైతుల నాయకులు బరోడా దివానుగారిచెంతకును సున్నాదిక్కున కొందరు రాయబారులను పంపియుండిరి. నిర్వాతభాగిరతమహాసభ తరఫున బరోడారాజ్యమునకు కార్యదర్శిగా నున్నవారు. సమస్తమున మహాసభయొక్క ప్రతినిధులిద్దరు విచారించి తయారుచేసిన నివేదికను ప్రచురించిరి. రాయబారులు వివరించిన విషయములను సంస్థానప్రజా మహాసభవారు ప్రకటనములును ఫలవంతములైనవి. ఆప్రమేలినూబాయగు కొసలారుగారు గుజరాతునాయబ్ సూబాగా మార్చబడిరి, ఆప్రమేలిక ఇదివరకు నూబాగానున్న నాదకర్ణి మరల ఆస్థానమున వేయబడిరి.

కొడినార్ అవ్వల్ కర్కున్ గారి "జులుమ్" వలన పారిజనభయాత్రా యము గోలుపోయెనుగదా! అపుడా అధికారి ఆవాలత్ పర్చి సైకోనబడిచున్నది.

### గోహత్యకై సంస్థానాధీశుని అనుమతి

మాంగ్రోలు సంస్థానాధీశుడగు షేకు సాహెబుగారు తన సంస్థానములో గోహత్యచేయుటకై అనుమతి నిచ్చెనట. అందులకై హిందువులు బొంబాయిలోసభచేసి నరేంద్రమండలి అధ్యక్షుడైన పాటియాలా మహారాజాగారికి ఈ విషయము మనవిచేయవలెనని తీర్మానించిరి. అప్రకారము మాంగ్రోలు సంస్థానాధీశుని అనుమతివలన సంస్థానప్రజలకు పరస్పరద్వేషములు ప్రబలగలవని తంతివార్త పంపబడెను.

## వింతలు విశేషములు

అజ్మీరుజిల్లాలో నీకాడు కోర్టులో సాక్ష్యమునిచ్చుట కైపిలిపించబడిన ఒకహిందూ స్త్రీ కోర్టులోనే అదికశువును కనెను. కొంతఆశ్చర్య మద్యేను.

స్పెయిన్‌లో ఒకకూలివానికి ఆదాయపుపన్ను అధికారులు అతని ఆదాయవివరములను తెలుపుటకై ఒకఫారమును పంపిరి. అతడుదానిని భర్తీచేసి పంపినతర్వాత కొన్నాళ్లకు అతడు చెల్లింపవలసినదానిని తెలియజేయు పత్రము ఒకటిపంపబడెను. అందులో ఏమియులేదనుట యుండెను. కూలివాడు సంతోషముతో అవిషయమును మరచిపోయెను. మరికొన్ని రోజులతరువాత చెల్లింపవలసిన దానిని చెల్లింపవలసినది అనునోటీసువచ్చెను. అందులో ఏమిలేదు, చెల్లింపవలసినదిఅనియుండెను. ఆదాయపుపన్ను అధికారులను సంతృప్తిపరచుటకై అతడు కట్టవలసిన గదుఫారము నొకదానిని తెచ్చి దానిలో ఏత్యైంత పంపించుమని వ్రాయుట ఏమిలేదు. అన్నివాని దానిని మరియొకసారి పంపెను. ఇట్లు ఏమిలేదు, ను మరియొకసారి వ్రాయుటకై ఒక్క పెన్ని అణావసరమైను.

### భూకంపము బావులనేర్పరచుట

ఈమధ్య బీహారులో భూకంపము సంభవించినతర్వాత జరిగినచరిత్రము నొకదానిని యం. యస్. దత్ వకీలుగారు [మోతీహారి] తెలియ జేయుచున్నారు. చంపారన్ జిల్లాలో ఒక గ్రామములో పైరులమధ్యనుంచి లోతుగలబావులు ఏర్పడినవట. ఒక్కొక్కటి ఇరవై మొదలు ౧౫౦ అడుగులవరకు నిరునిండియున్నవట.

### నగ్నశరీరులపెండ్లి

అమెరికాలో కాలిఫోర్నియా ప్రాంతము కలదు. ఇచ్చటి యొకసగమ్బద్ధున విలియాయను నొకగ్రామము కలదు. ఆగ్రామస్థులు వస్త్రములులేకుండి బరిబత్తలగానుందురు. ఇది ఇప్పటి నాగరికత, అనేక పాశ్చాత్యదేశములలో నిట్టివారు సంఘము లేర్పరచుకొని ఈయాచారమునవలంబించినారు. అదియటుండనిమ్ము.

ఆగ్రామములో ఇటీవల నొకపెండ్లిజరిగినది. వధూవరులిద్దరును ఒంటిమీద బట్టలులేకుండ వచ్చిరి. వీరితోపాటు పాదిరి (మతాచార్యుడు) కూడ ఆట్లేయుండెను. వివాహము చూచుటకువచ్చిన స్త్రీపురుషులందరు ఆస్థితిలోనే సభనలంకరించి కూర్చుండిరి. వారికాళ్లకు పాపోసులు మాత్రముండెను.

వివాహకర్మ ఆరంభమున పాదిరీగారు బైబిలుగ్రంథమునువిప్పి చదివి. మనము నైసర్గిక సౌందర్యముగల సకోవప్రాంతమున నగ్నశరీరులమై దైవముసెదుటనిలచియున్నాము. మానవనిర్మితమగు దేవళము మనకవసరములేదు. ఈపర్వతప్రదేశములే; రాతిగోడలు, కొండచరియలు, పూలువస్త్రములు ఇవి క్రైస్తవములు. మనకివి యొక్కరలేవు. శరీరకాంతియే కన్నులకింపౌనది, ఇట్లుపన్యసించినపిమ్మట. పాదిరీ ౧౧ వ అధ్యాయముచదివెను, తరువాత తనభావములను ఉపబలముగ ప్రమాణములుజూపెను. అటుపైన ప్రేమకలదని వధువుగాని. విభునియందుగానుండునదనివధువుగాని అనకయే. వివాహమైనదని ప్రకటింపబడెను. వివాహప్రకటన కాగానే, వరుడు వధువును కౌగిలించుకొని ముద్దుపెట్టుకొనెను. తదనంతరము వారుస్వాతంత్ర్యముచాలఇష్టము; కనుక వేసవిలో పెండ్లిచేసుకుంటిమి, అనివధువుప్రకటించెను. అసహ్యకరమైన వస్త్రధారణమునాకుఇష్టముకాదు కనుక నేనునగ్నశరీరముతో (బరిబత్తలై) ఉండుట మంచిదనుకొంటిని. అనివక్కాణించెను.

ఈవిధముగా వివాహసంస్కారము పూర్తియైనది నూతనదంపతులు చిరతరాయురారోగ్య ఐశ్వర్యములననుభవింతురుగాక!

### బావిలో నుంచి పొగ

సోలాపూర్ జిల్లాలో ఒకగ్రామములోబాబు భగవత్స్వామిగారి యింటిబావిని శుద్ధిచేయుచుండగా బావి అడుగునుండి పొగరేగసాగెను. పక్కల పనిచేయుచుండిన కూలివాండ్రందరు బెదరిపారిపోయిరి. నిరుపయోగము చేడియయ్యెనట, జిల్లామేజస్ట్రేటువచ్చి ఆ జలములో ఏమికలియున్నదో పరీక్షచేయించుటకై పంపెను.

### క్రొత్తరికార్డులు

FT. 3052. కలియుగమందు...భరతాశ్వార్. FT. 3050. ...వేసమందలి. FT. 8165. ...వర్తక బాలా. FT. 3122. నేను ...వర్తక...పరమ... FT. 3123. ...గానిమాట... FT. 3033. ...రావు. ...

అడ్రసు:— ... సికిందరాబాదు (దక్కను)

### గోలకొండపత్రికా కార్యాలయమున వెలకు దొరకు గ్రంథములు

| | |
|---|---|
| హిందువుల పండు... | -8-0 |
| ఉచ్చల విషాదనాటకము | -3-0 |
| శిశురక్షణ | 0-3-0 |
| కృష్ణార్జున సంవాదము | -5-0 |
| ...సంఘోద్ధరణ | -3-0 |
| కమ్మలరాజ వంశావళి | -2-0 |
| ...లహరి | 1-0 |
| ...రి | 3-0 |
| ...మ శతక... | 1-0 |
| ...నామా విజయము (హరిక | 1-6 |
| ...చరిత్ర | 0-6 |
| ... | -6 |
| ...రాయ | -0 |
| ...దముల చరిత్ర | 0 |
| హోలీక...రు జం... | 0 |
| ...కొల్ల ...బూలియ్య ... | 0 |
| పాండవీనోట్లు ,, | -0 |

వలెను ...

గోలకొండ... కార్యాలయము ...

హైదరాబాదు

## వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యాపారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను విస్తరించియున్నది. ప్రకటనకేట్లు వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక" హైదరాబాదు, అని వ్రాయుడు.



(STAMP)

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Ramakrishna Reddy.